ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

: fb.com/vaartha Digital


Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

09-07-2025, బుధవారం



బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు

## ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించండి - సీఎం రేవంత్




**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా జహీరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి కేంద్రం పూర్తి స్థాయిలో సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలోని పరిశ్రమల అభివృద్ధికి మేలు చేస్తుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన వివరించారు. వరంగల్ విమానాశ్రయం, ఎయిరోడిఫెన్స్ కారిడార్ పై చర్చ రాష్ట్ర ప్రాధాన్య అంశాలపై మంత్రి గోయల్‌కు వినతిపత్రం అందజేసిన సీఎం, వరంగల్ విమానాశ్రయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా, హైదరాబాద్‌బెంగళూరు మధ్య ప్రతిపాదిత ఎయిరోడిఫెన్స్ కారిడార్‌కు అనుమతి ఇచ్చి కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సూచించారు. ఈ కారిడార్ అమలైతే, దక్షిణ భారతదేశానికి రక్షణ పరిశ్రమల కేంద్రంగా తెలంగాణ అవతరిస్తుందన్నారు. పలువురు కేంద్ర మంత్రులతో భేటీలు ఈ భేటీకి ముందు సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కూడా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరిపారు. వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయ్యి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సహకారం పొందేందుకు సీఎం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో చక్కటి సమన్వయంతో ముందుకు వెళ్లే దిశగా కృషి చేస్తున్నట్టు తెలుస్తోంది.

# నేడు భారత్ బంద్..



ఈ రంగాలపై ప్రభావం!


-ప్రభుత్వ కార్యాలయాలు మరియు అనేక ప్రైవేట్ ఆఫీసులు మూసివడతాయి.

-అత్యవసర సేవలు కొనసాగుతాయే అయినా, కొన్ని ప్రత్యేక వైద్య సేవలు నిలిచిపోవచ్చు.

-పరీక్షలు మరియు తరగతులు వాయిదా పడవచ్చు.

**దేశవ్యాప్తంగా పది కేంద్ర కార్మిక** సంఘాలు కలిసి నేడు భారత్ బంద్ నిర్వహిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్మిక హక్కులను కాలరాయుతున్నాయని ఆరోపిస్తూ, ఈ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రధానంగా కార్మిక సంక్షేమంపై ప్రభావం చూపే విధానాలకు వ్యతిరేకంగా ఈ ఉద్యమం సాగుతోంది. బంద్ సందర్భంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నాయి. బంద్ ప్రభావిత రంగాలు ఈ భారత్ బంద్ ప్రభావం ప్రధానంగా పరిశ్రమలు, పోస్టల్ సేవలు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, ప్రజారవాణా రంగాలపై కనిపించనుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, సహకార బ్యాంకులు తాత్కాలికంగా సేవలు నిలిపివేయవచ్చని సమాచారం. కొన్ని ప్రాంతాల్లో బస్సులు, ట్రాన్స్‌పోర్ట్ సర్వీసుల నిలిపివేత కారణంగా ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ప్రైవేటు రంగ బ్యాంకులు, స్వతంత్రంగా నడిచే సేవా రంగాలు యథాతథంగా పనిచేయవచ్చని అధికారులు తెలిపారు. మార్కెట్లు, షాపింగ్ మాల్‌లు, ఇకామర్స్ సేవలు నిలిచిపోవచ్చు. ప్రభావం లేని రంగాలుఈ బంద్‌కు విద్యా సంస్థలు, ప్రైవేటు ఆఫీసులు పెద్దగా ప్రభావితమయ్యే అవకాశాలు లేవు. పాఠశాలలు, కళాశాలలు యథావిధిగా పనిచేసే అవకాశముండగా, ఐటీ కంపెనీలు, ప్రైవేట్ కార్యాలయాలు కూడా సాధారణ కార్యకలాపాలు కొనసాగించేలా ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు, సంబంధిత విభాగాలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాయి. అయినా, రవాణా రంగంలో అంతరాయాలు తలెత్తే అవకాశం ఉండడంతో ప్రజలు తమ ప్రయాణాలను ముందుగా పరిగణనలోకి తీసుకొని ప్లాన్ చేసుకోవాలి.

## త్వరలో అభ్యుదయ రైతులకు వైఎస్ఆర్ పేరుమీద అవార్డులు - భట్టి



**దివంగత సీఎం డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి** జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రభుత్వ రంగ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన ప్రకటన రాజకీయ, రైతు వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. అభ్యుదయ రైతులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో వైఎస్ఆర్ పేరిట అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. వైఎస్ఆర్ పేరుతో అవార్డుల ప్రణాళిక రాష్ట్రవ్యాప్తంగా పంటల ఉత్పత్తిలో ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్న, సముదాయాభివృద్ధికి కృషిచేస్తున్న అభ్యుదయ రైతులను గుర్తించి వారికి వైఎస్ఆర్ అభ్యుదయ రైతు అవార్డులు'ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అవార్డుల ద్వారా రైతుల్లో పోటీ మనోభావం, సాంకేతికత పట్ల ఆసక్తి పెంచేందుకు ఇది దోహదపడుతుందని భట్టి అన్నారు. ఇది వైఎస్ఆర్ రైతు పథకాల ఆత్మను

>>2

## బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు : మంత్రి పొన్నం





**హైదరాబాద్ :** బోనాల ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల నిధులు విడుదల చేసిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆషాఢ మాస బోనాలు ఉత్సవాల సందర్భంగా అంబర్పేట మహంకాళి దేవాలయంలో అధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్పేటఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంత రావుతో కలిసి అంబర్పేట నియోజకవర్గంలోని వివిధ ఆల యాలకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్ని దేవాలయాల కు ఖర్చు కోసం ఇప్పటికే చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరుపున మంత్రులు పట్టు వస్త్రాలు మర్పిస్తారని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల్లో అధికారులు విధి నిర్వహణలో ఎక్కడ లోపం లేకుండా చూసుకోవాలన్నారు. గత సంవత్సరం జరిగిన తప్పిదాలు పునరావృతం జరగకుండా చూసుకోవాలన్నారు. రోడ్డు సమస్యను వర్షం లేనప్పుడు 48 గంటల్లో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈనెల 13వ తేదీన సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు, 20న లాల్దర్వాజా బోనాలు, అంబర్పేట బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. 3 వేలకు పైగా దేవాలయాల్లో బోనాల ఉత్సవాల పూజలు జంట నగరాల్లో 3 వేలకు పైగా దేవాలయాల్లో బోనాల ఉత్సవాల పూజలు జరగనున్నాయని, బోనాల ఉత్సవాలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు, చేశామని తెలిపారు. పోలీస్, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ ,దేవాదాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ఉత్సవాల్లో విధి నిర్వహణలో ఎక్కడ అలసత్వం లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. జల మండలి దేవాలయం వద్ద డ్రైనేజీ లీకేజీలు లేకుండా బోనాల నిర్వాహకులకు చెక్కులు పంపిణి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎంపి వి. హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తదితరులు చూసుకోవాలని, మంచి నీటి పాకెట్ లు అందించాలని చెప్పా రు. ప్రత్యేక జనరేటర్ ఏర్పాటు చేయాలి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి ఫైర్ ఇంజన్ లతో పాటు ఎమర్జెన్సీ బృందాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో, కార్పొరేటర్లు పద్మ, విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్యగౌడ, కన్నె ఉమా రమేష్యాదవ్, అమృత, అడిషనల్ కలెక్టర్ జి. ముకుంద రెడ్డి, జోనల్ కమీషనర్ రవి కిరణ్ డిసిపి ఈస్ట్ జోన్ బాలస్వామి, అడిషనల్ డిసిపి నర్సయ్య ట్రాఫిక్ డిసిపి అశోక్, ఏసీపీ లు హరీష్ కుమార్, శ్రీనివాస్ . ఇనస్పెక్టర్ కిరణ్ కుమార్, ఎండోమెంట్స్ అడిషనల్ కమీ షనర్ కృష్ణవేణి, ఆర్ జె సి రామకృష్ణ రావు, డిసీ వినోద్ రెడ్డి, జి హ ఎంసీ డీసీ మారుతీ దివాకర్, ఏఎంహెచ హేమలత, జలమండలి అధికారులు ప్రభు, టీ శ్రీధర్, విష్ణు వర్ధన్ రావు, తహసీల్దార్ అన్వార్ హుస్సేన్ పాల్గొన్నారు. పొన్నం ప్రభాకర్ వయస్సు ఎం? పొన్నం ప్రభాకర్ గౌడ్ 1967 మే 8న జన్మించారు. 2025 జూలై ప్రస్తుతానికి ఆయన 58 సంవత్సరాలు ఉన్నారు. పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎవరు? పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు. 2024 లలో హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై, ప్రస్తుతం తెలంగాణ రవాణా మరియు తీది సంక్షేమ శాఖల మంత్రిగా ఉన్నారు. గతంలో ఆయన 15వ లోక్‌సభ సభ్యులు, అలాగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ (2018-2023)గా సేవలందించారు.



## మతమార్పిడి కట్టడికి శ్రీవారి పుస్తకప్రసాదం

**తిరుమల:** తెలుగురాష్ట్రాల్లో మతమార్పిడులను సమూలంగా అరికట్టి, సనాతన ధర్మం వైభవం, విశిష్టతపై అవగాహన కలిగించేందుకు హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజల్లో హిందూ మతంపై విశ్వాసం, హిందూ ధర్మంపై నమ్మకం కలిగించేలా టిటిడి పుస్తకప్రసాదం పంపిణీకి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని దళితవాడలు, మారుమూల గ్రామాలు, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సిఎం చంద్రబాబునాయుడు, హిందూ ధర్మం, హింధూ మతం పరిరక్షణకు టిటిడి మరింత దృష్టి సారించాలని సూచించారు. పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే టిటిడి పాలకమండలి చైర్మన్ బిఆరా నాయుడు, టిటిడి ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆ దిశగా అడుగులేస్తున్నారు. పుస్తకప్రసాదం కార్యక్రమంతో మతమార్పి డులకు అడ్డుకట్టవేయొచ్చని ఆలోచన చేశారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ విభాగాన్ని భాగస్వామ్యం చేస్తూ హిందూ మతం వ్యాప్తి, మతం గురించి మరింతగా విశ్వాసం కలిగించేలా పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయనున్నారు. దేశం, నలుమూలల నుండేగాక విదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు తిరుమలలో వైకుంఠం క్యూకాంప్లెక్స్ లోని కంపార్టుమెంట్ల లో ఈ పుస్తకాలను వితరణ చేసేందుకు నిర్ణయించారు. ఈ పుస్తకాలను టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడుకు టిటిడి అధికారులు అందజేశారు. రాష్ట్రంలో మతమార్పిడులను పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంగా టిటిడి తమవంతు భాగస్వామ్యం అయ్యి ముందుకు కదులుతోంది. హిందూమతంపై విశ్వాసం కలిగించేలా దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంతోబాటు హిందూ మతంనుండి అన్యమతంలోనికి జరుగుతున్న మత మార్పిడులను అరికట్టడానికి టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు సూచనలతో టిటిడి పుస్తకప్రసాదం అనే

>>2

## నూతన క్రిమినల్ చట్టాల అమలుపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి సమీక్ష



**హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా ఏడాది క్రితం అమల్లో వచ్చిన నూతన క్రిమినల్ చట్టాలు తెలంగాణలో ఏ విధంగా అమలవుతున్నాయనే దానిని పరిశీలించేందుకు కేంద్ర హోంశాఖ ప్రత్యేక ప్రతినిధుల బృందం మంగళవారం నాడు హైదరాబాద్కు విచ్చేసింది. ఈ సందర్భంగా ఈ బృందం రాష్ట్ర ఉన్నతాధికారులతో భేటీ అయ్యింది. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్లో జరిగిన ఈ భేటీలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, డిజిపి జితేందర్, సిటీ కొత్వాల్ ఆనంద్ సహా కేంద్ర హోంశాఖ తరపున జాయింట్ సెక్ర టరీలు, ఎన్ఎ ఆర్బి, బిపిఆర్ అండ్ బి, ఎన్ఐఐసి విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ రాష్ట్రంలో నూతన క్రిమినల్ చట్టాల అమలుగురించి డిజిపి జితేందరన్ను అడిగి తెలుసుకున్నారు. ఐపిసిల స్థానంలో వచ్చిన కొత్త చట్టాల అమలులో ఎక్కడా ఇబ్బందులు లేకుండాచూడాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ఉన్నతాధికారులను కోరారు. అనంతరం డిజిపి జితేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన క్రిమినల్ చట్టాల అమలు పక్కాగా జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన అందించారు. దీంతో పాటు తెలంగాణ పోలీసులు ఇటీవల కాల ంలో సాధించిన విజయాలను డిజిపి కేంద్ర హోం శాఖ ప్రతినిధుల బృందానికి వివరించారు. దీంతో పాటు రాష్ట్ర పోలీసు కేడర్కు సంబంధించిన వివరాలు శాంతి భద్రతల నిర్వహణ, ఇటీవల కాలంలో భద్రతకు సంబంధించి పలు అంశాలలో పోలీసు శాఖకు ఎదురైన సవాళ్లను ఎలాఅధిగమించామనే దానిపైనా డిజిపి జితేందర్ వివరించారు. భారతదేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు? భారతదేశంలో 2023లో క్రిమినల్ చట్టాలలో సంస్కరణలకై మూడు కొత్త చట్టాలు తీసుకొచ్చారు. భారత న్యాయ స్మృతి, భారత సాక్ష్య చట్టం, భారత శిక్షా స్మృతి ఇవి 2024 జులై 1 నుండి అమల్లోకి వచ్చాయి. పాత క్రిమినల్ చట్టాలు మరియు కొత్త క్రిమినల్ చట్టాలు మధ్య తేడా ఏమిటి? పాత క్రిమినల్ చట్టాలు బ్రిటిష్ కాలంలో రూపొందించబడినవి, శిక్షలపైనే ఎక్కువగా దృష్టిసారించేవి. కొత్తచట్టాలు బాధితుల హక్కులకు ప్రాధాన్యం ఇస్తూ, ఫాస్ట్ ట్రాక్ న్యాయంకోసం మౌలిక మార్పులు చేయబడ్డాయి.

## రాయలసీమలో సామాజిక న్యాయం జరగాలి

**రాయలసీమ ప్రజావేదక చర్చా వేదికలో వక్తలు!**



**అనంతపురం :** రాయలసీమ ప్రాంతంలో సామాజిక న్యాయం చేయాలని మానహక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్. ఎం.బాషా పేర్కన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్లో రాయలసీమ సమస్యలపై ప్రజా ఉద్యమ కారుడు పసలూరి ఓబిలేసు అధ్యక్షతన చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఎం. బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 14న పసలూరి ఓబిలేసు ఆధ్వర్యంలో రాయలసీమ ప్రజా వేదిక ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో స్థానికంగా ప్రజా సంఘాలు, మేధావుల సూచనలు, సలహాలు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. తర్వాత మిగతా రాయలసీమ జిల్లాలో కూడా ఇలాంటి సభలు ఏర్పాటు చేసి అందరి సూచన, సలహాలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ రాయలసీమలో సామాజిక న్యాయం జరగాల్సిన ఆవశ్యకత చాలా వుందాన్నారు. ప్రభుత్వరంగంలో మంజూరు తన సామాజిక ఉద్యమ చరిత్రలో మొదటి సారి సామాజిక రాయలసీమ అంశం చర్చకు వచ్చిందన్నారు. ఇది ఎంతో శుభదాయం, ఆయా వర్గాలు ప్రజాక్షేత్రం రావాల్సిన అవసరం వుంది, ఈ నేరు సందర్భానుసారంగా ఆనందపడుతున్నానన్నారు. గతం ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ ప్రభుత్వరంగంలో మంజూరు చేసిందని, ఆ కాలేజిలు నిర్మాణ దశలో వున్నాయని వాటిని ప్రైవేట్ రంగాలకు అప్పగించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం ఏదైనా విధానాల విషయంలో ఒకే రకంగా ఉండాలన్నారు. చివరికి మెడికల్ సీట్లు అడ్మిషన్లు కూడా అవసరం లేద కేంద్ర ప్రభుత్వాని ఉత్తరం రాయడం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు తను ఎన్నడూ చూడలేన్నారు. దేశంలో అన్ని ఐఐటి లోనూ రిజర్వేషన్లు వున్నాయని, తిరుపతి ఐఐటిలో రిజర్వేషన్ లేక పోవడం వెనక వున్న కుట్ర ఏమని ప్రశ్నించారు. అదే విధంగా అమరావతి రాజధానిలో జరిగే ఉద్యోగ నియామకాలలో రాయలసీమ అభ్యర్థులకు అన్యాయం జరిగే ప్రమాదం వుంద్నారు. వక్తలు మాట్లాడుతూ అమరావతి రాజదాని పరిధిలో జరిగే ఉద్యోగ నియామకాలకు ఫ్రీ జోన్ ఏర్పాటు చేయాలన్నారు. మిగతా వక్తలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు వ్యవసాయం, సాగునీరు లాంటి అంశాలపై రాయలసీమ ఉద్యమాలు జరిగాయని, సామాజిక అంశాలు కూడా చర్చ చేయాలని, వాటి కోసం పోరాడాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ ను రాయలసీమకు తరలించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో

>>2


## వందేళ్లకు పైబడిన వత్సల అనే ఏనుగు మృతి



**పన్నా టైగర్ రిజర్వ్‌కు** చిరస్మరణీయ గుర్తుగా నిలిచిన వత్సల అనే ఆడ ఏనుగు తన శతాబ్దపు జీవనయానాన్ని ముగించింది. వయోవృద్ధతతోపాటు అవయవాలు పని చేయకపోవడంతో మంగళవారం తుదిశ్వాస విడిచిందని అటవీ శాఖ వెల్లడించింది. ఆసియాలో అత్యంత వృద్ధ ఆడ ఏనుగు గా గుర్తింపు పొందిన వత్సల మరణంతో పీటీఆర్ సిబ్బందిలో విషాదం నెలకొంది. దాదీ మ్మాగా పిలిచే వత్సల పన్నా అడవుల్లో అందరి మనసు దోచింది. అనారోగ్యంతో బాధపడుతూ హినౌతా క్యాంపులో పశువైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ మరణించింది. వత్సల మృతిచెందిన విషయం తెలియగానే ఫీల్డ్ డైరెక్టర్ అంజనా సుచితా టిర్కీ, డిప్యూటీ డైరెక్టర్ మోహిత్ సూద్, వైద్యుడు సంజీవ్ గుప్తా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం

>>2

# హైడ్రా పై ప్రశంసలు కురిపించిన కర్ణాటక ఇంజినీర్ల బృందం




తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హైడ్రాకార్యక్రమం ఇతర రాష్ట్రాలకూ ప్రేరణగా మారుతోంది. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణలో హైడ్రా వేసిన అడుగులు మెచ్చుకోదగినవని కర్ణాటక నుంచి వచ్చిన ఇంజినీర్ల బృందం అభిప్రాయపడింది. మంగళవారం హైదరాబాద్ పర్యటనలో భాగంగా వారు హైడ్రా పర్యవేక్షణలో జరుగుతున్న పలు చెరువుల అభివృద్ధి పనులను పరిశీలించారు. పత్రికలలో చదివిన ఆ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూడడం ద్వారా తమ అంచనాలను మించిందని తెలిపారు. హైడ్రా మోడల్‌ను అనుసరించనున్న కర్ణాటక కాలుష్యం వల్ల దెబ్బతిన్న చెరువులను తిరిగి శుద్ధి చేసి, ప్రజలకు తిరిగి అందుబాటులోకి తీసుకురావడం ఎంతో కష్టమైందని, కానీ తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సుశ్రద్ధతో కూడినదిగా ఉందని బృందం వ్యాఖ్యానించింది. చెరువులు, నాలాలు కబ్జా కాకుండా పరిరక్షించడం వల్లే వరదలు నివారించవచ్చని వారు స్పష్టంచేశారు. హైడ్రా మాదిరిగా తమ రాష్ట్రంలో కూడా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కర్ణాటక ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. హైడ్రా - సమగ్ర పరిష్కారాల వ్యవస్థగా మారుతోంది. ప్రారంభంలో చెరువుల పరిరక్షణకు మాత్రమే పరిమితమైన హైడ్రా, ప్రస్తుతం నాలాల నిర్వహణ, భూకబ్జాలను నివారించడం, వరదల నియంత్రణ వంటి అంశాల్లోనూ సమగ్రంగా పనిచేస్తోంది. మునిసిపల్, రెవెన్యూ, మౌలిక వసతుల శాఖలతో సమన్వయం చేసి హైడ్రా శాశ్వత పరిష్కారాలకు దోహదపడుతోంది. ఈ విధానం అన్ని రాష్ట్రాలు అనుసరించాల్సిన మోడల్ అని కర్ణాటక బృందం అభిప్రాయపడింది. హైడ్రా విజయవంతం కావడం ద్వారా నగరాల పునరుత్థానానికి ఇది మార్గదర్శకంగా నిలుస్తుందని స్పష్టమవుతోంది.

# గుజరాత్ వంతెన ప్రమాదంపై స్పందించిన కేటీఆర్



**గుజరాత్‌లో మరో వంతెన** కుప్పకూలిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన బీజేపీ ప్రచారం చేసుకునే డబుల్ ఇంజిన్ గుజరాత్ మోడల్ కు మరో ఉదాహరణ అంటూ"ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ విమర్శలు: డబుల్ ఇంజిన్ సర్కార్‌ల వైఫల్యం గతంలో మోర్బీ వంతెన కూలి 140 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనను కేటీఆర్ గుర్తుచేస్తూ, తాజాగా జరిగిన ఈ సంఘటన మరోసారి షాక్‌కు గురిచేసిందని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్న గుజరాత్, బీహార్‌లలోనే తరచూ వంతెనలు ఎందుకు కూలుతున్నాయి? ఈ ఘటనపై ఎన్డీఎస్‌ఏ లేదా ఇతర స్వతంత్ర సంస్థలతో సమగ్ర విచారణ జరిపిస్తారని ఆశిస్తున్నా. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని కేటీఆర్ తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇది డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల పాలనలో జరుగుతున్న నాణ్యతా లోపాలకు, నిర్మాణ లోపాలకు నిదర్శనమని ఆయన పరోక్షంగా ఆరోపించారు. పద్రా సమీపంలో గంభీర వంతెన కూలింది ఈ దుర్ఘటన గుజరాత్‌లోని పద్రా సమీపంలో చోటు చేసుకుంది. మహిసాగర్ నదిపై నిర్మించిన గంభీర వంతెన బుధవారం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ భయంకరమైన ప్రమాదం జరిగిన సమయంలో వంతెనపై నాలుగు వాహనాలు ప్రయాణిస్తున్నాయి. అవి ఒక్కసారిగా నదిలోకి పడిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు, స్థానిక పోలీసులు అత్యంత వేగంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, నదిలో పడిపోయిన పలువురిని సురక్షితంగా కాపాడగలిగారు. అయితే, ఇంకా నదిలో గల్లంతైన మరికొందరి కోసం పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ వంటి సహాయక సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలను కలిగించింది. వరుసగా వంతెనలు కూలుతున్న ఘటనలు ప్రభుత్వ నిర్మాణ నాణ్యత ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కేటీఆర్ అర్హతలు? కేటీఆర్ (కల్వకుంట్ల తారకరామారావు) ఇంజినీరింగ్‌లో బీసీఇ పూర్తిచేసి, యు.ఎస్‌లో ఎంబిఎ చదివారు. అభ్యాసంతో పాటు రాజకీయాల్లోనూ ప్రావీణ్యం సంపాదించి తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ నాయకుడిగా ఎదిగారు.

# జగన్ విమర్శలకు నారా లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్





**ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ** శాఖల మంత్రి నారా లోకేష్, మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన విమర్శలకు బలమైన కౌంటర్ ఇచ్చారు. కడపలో స్థాపించిన వై.ఎస్.ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విషయంలో వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యాన్ని వివరించారు. 2020-21లో యూనివర్సిటీ ప్రారంభించినప్పటికీ, సొంత భవనాలు లేకుండా, ఫుల్ టైం ఫ్యాకల్టీ లేకుండా మూడు సంవత్సరాలు యూనివర్సిటీ నడిపారని విమర్శించారు. కన్సల్టెంట్లతో తరగతులు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో జగన్ ఆడుకున్నారన్నారు. దీవీతి అనుమతి లేకుండా మూడు బ్యాచ్‌లను నష్టపరిచారని తెలిపారు. సి.ఒ.ఎ నోటీసులు, అనుమతుల పెండింగ్, కోర్టు స్టే 2024లో సి.ఒ.ఎ జులై 1, 2 తేదీలలో యూనివర్సిటీని తనిఖీ చేసి, కనీస సౌకర్యాలు లేవంటూ జులై 26న నోటీసులు ఇచ్చిన విషయాన్ని లోకేష్ వెల్లడించారు. అక్టోబర్ 10న మూడు బ్యాచులకు అనుమతి లేదని సి.ఒ.ఎ స్పష్టం చేసింది. నవంబర్ 20న యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తాత్కాలిక అధ్యాపకుల నియామకంపై నిర్ణయం తీసుకుంది. అయితే వైసీపీ హయాంలో ఇచ్చిన రెగ్యులర్ అధ్యాపకుల నియామక నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నష్టం కాకుండా తాత్కాలిక సిబ్బందిని నియమిస్తూ చర్యలు తీసుకుంటోందన్నారు. జగన్ ఆరోపణలపై లోకేష్ కౌంటర్ - ఎ.డి.సి.ఇ.టి పరీక్షపై వివరణ జగన్ వేసిన ఆరోపణలపై స్పందించిన లోకేష్ మీరు చేసిన తప్పులకు మాకు శాపాలు పెట్టడం ఏంటీ?" అంటూ నిలదీశారు. వైసీపీ హయాంలో జరిగిన కోతలే ఈ సంవత్సరం ఎ.డి.సి.ఇ.టి పై ప్రభావం చూపాయని చెప్పారు. ప్రస్తుతం ఎ.పి.ఎస్.సి.హెచ్.ఇ నికు లేఖలు రాసి ఎ.డి.సి.ఇ.టి కన్వీనర్‌ను నియమించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. విద్యార్థుల హక్కులను కాపాడేందుకు, శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. తాము గత ప్రభుత్వానికి బాధ్యతలు ఉన్నప్పటికీ, విద్యార్థులకు నష్టం కాకుండా అండగా ఉంటామని నారా లోకేష్ స్పష్టం చేశారు.

# మతమార్పిడి కట్టడికి శ్రీవారి పుస్తకప్రసాదం

>>2 కార్యక్రమం ప్రవేశపెట్టింది. ప్రధానంగా దళితవాడలు, మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మన సనాతన ధర్మంయొక్క ప్రాధాన్యత, శ్రీవారి వైభవం, హిందూ సాంప్రదాయం, మహాపురుషుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ముద్రించిన టిటిడి పంపిణీ చేయబోతోంది. అలాగే తిరుమలకొండపై వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనంకోసం వేచివుండే భక్తులకు నిరంత రంగా పుస్తకాలను వితరణచేయనున్నారు. పుస్తకప్రసాదంగా 1.శ్రీవేంకటేశ్వరవైభవం, 2. విష్ణు సహస్ర నామం, 3. వేంకటేశ్వర సుప్రభాతం, 4. భజగోవిందం, 5. లలితా సహస్రనామం, 6. శివస్తోత్రం, 7. భగవ ద్గీత, 8. మహనీయులుచరిత్ర తదితరపుస్తకాలను ఛైర్మన్ నాయుడు ధర్మప్రచారపరిషత్ అధికారులకు అందజేశారు.

# త్వరలో అభ్యుదయ రైతులకు వైఎస్ఆర్ పేరుమీద అవార్డులు - భట్టి

>>2 ప్రతిబింబించే విధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఫౌండేషన్ ఏర్పాటుకు చర్చలు వైఎస్ఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన పేరు మీద ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ఫౌండేషన్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన శిక్షణా శిబిరాలు, అవార్డులు, రిసర్చ్ ప్రోగ్రాములు నిర్వహించాలని భావిస్తున్నారు. తద్వారా వైఎస్ఆర్ తీసుకొచ్చిన రైతు సంక్షేమ విధానాలను కొత్త తరం రైతులకు పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# రాయలసీమలో సామాజిక న్యాయం జరగాలి

>>2 చేసిన మెడికల్ కాలేజి లను ప్రభుతమే కొనసాగించాలన్నారు. రాచేపల్లి లెదర్ పరిశ్రమను తక్షణం ప్రారంభించాలన్నారు. ఎస్ సి, ఎస్ టి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడి పరిశ్రమలలో స్థానికులకు 60 శాతం ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సహజన ఖనిజ వనరుల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వలసన నివారణ కోసం ఉపాధి హామీ పథకం ఏడాది పొడవునా కొనసాగించి, కనీస వేతనం ద్వారా రోజుకు రూ.500 కూలీ నిర్ణయుంచాలని డిమాండ్ చేశారు. కూలీ నిర్ణయుంచాలని స్థానిక చెరువులు, నీటి కుంటలలో ఉపాధి హామీ పథకం ద్వార పూడిక తీసి, భూగర్భ జలాలను కాపాడలన్నారు. వీటితో పాటు తుంగభద్ర కృష్ణా జలాల లో మన వాటా కోసం పోరాడాలన్నారు. హెచ్ ఎల్ సి నీటి వినియోగం కోసం సమాంతర కాలువ అనివార్యమన్నారు. హంద్రీ నీవా కాలువకు సిమెంట్ నిర్మాణాలు చేస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జిలాలు అడుగంటిపోతాయని, కాలువల కోసం భూములు త్యాగం చేసిన రైతుల అన్యాయం చేయవద్దని సూచించారు. కరువు నివారణలో భాగంగా 20 శాతం భూములను పచ్చ బయళ్లుగా ఏర్పాటు చేసి పశులు, గొర్రెలకు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. వీటి నుంచి పాడి పరిశ్రమ, గొర్రెలు, మేక పంపకం ద్వార ఉపాధి మెరుగుపడి వలసలు తగ్గితాన్నారు. సామాజిక న్యాయం అంటే ఏమిటి? సామాజిక న్యాయం అనేది వ్యక్తుల హక్కులు గుర్తించబడి, రక్షించబడే సమాజంలో సంపద , అవకాశాలు, అధికారాల పంపిణీకి సంబంధించి న్యాయం . పాశ్చాత్య, ఆసియా సంస్కృతులలో , సామాజిక న్యాయం అనే భావన తరచుగా వ్యక్తులు తమ సామాజిక పాత్రలను నిర్వర్తించేలా, సమాజం నుండి వారి యోగ్యతను పొందేలా చూసే ప్రక్రియను సూచిస్తుంది. సామాజిక న్యాయం యొక్క డిమాండ్లు ఏమిటి? సామాజిక న్యాయం అనే భావనను బాగా అర్థం చేసుకోవడానికి ఐదు ప్రధాన సూత్రాలు చాలా ముఖ్యమైనవి. అవి వనరుల లభ్యత, సమానత్వం, భాగస్వామ్యం, వైవిధ్యం, మానవ హక్కులు .

# వందేళ్లకు పైబడిన వత్సల అనే ఏనుగు మృతి

>>2 క్యాంపులో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. కేరళ నుంచి పన్నా వరకు శతాబ్ద ప్రయాణం వత్సల జీవన ప్రయాణం నీలంబూర్ అడవుల్లో మొదలైంది. కలప రవాణా కోసం పనిచేసిన వత్సల, 1971లో మధ్యప్రదేశ్ హోషంగాబాద్‌కు తరలించబడింది. 1993లో పన్నా టైగర్ రిజర్వ్‌కు చేరిన వత్సల అక్కడ వన్యప్రాణి సంరక్షణలో కీలక పాత్ర పోషించింది. పులుల జాడలు గుర్తించడంలో విశేష సేవలు అందించింది. చివరి దశలో పుట్టిన ఏనుగు పిల్లలకు తల్లిలా మమకారాన్ని పంచింది. పన్నా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన వత్సల మరణాన్ని పన్నా ఎంపీ బ్రిజేంద్ర ప్రతాప్ సింగ్ భావోద్వేగపూరితమైన సమయంగా వర్ణించారు. వత్సల జీవితానికి నివాళులర్పిస్తూ పర్యాటకులు సోషల్ మీడియా వేదికగా తమ జ్ఞాపకాలను పంచుకుంటున్నారు. వత్సల జ్ఞాపకం పీటీఆర్ సిబ్బందికి, పర్యాటకులకు శాశ్వతంగా మిగిలిపోతుంది.

# తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు



తెలుగు రాష్ట్రాల్లో రాబోయే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తాజా ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు, అల్పపీడనాలు, ద్రోణి ప్రభావం కారణంగా వాతావరణంలో తీవ్రమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉరుములు, మెరుపులతో పాటు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ కేంద్రం వివరాల ప్రకారం ప్రస్తుత ద్రోణి ఈశాన్య అరేబియా సముద్రం నుండి పశ్చిమ బెంగాల్‌లోని గంగానది, దాని పరిసర ప్రాంతాల మీదుగా అల్పపీడన ప్రాంతంతో అనుసంధానించబడిన ఉపరితల ఆవర్తనం వరకు విస్తరించి ఉంది. ఇది దక్షిణ గుజరాత్ ప్రాంతం, ఉత్తర మధ్య మహారాష్ట్ర, విదర్భ, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల నుండి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఆంధ్రప్రదేశ్ - యానాం మీదుగా దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. ఈదురుగాలులతో కూడిన అతి భారీ వర్షాలు ఈ వాతావరణ పరిస్థితుల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణలోని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసారు. నిజామాబాద్, మంచిర్యాల జిల్లాలకు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆ రెండు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. పిడుగులు పడే ఛాన్స్ ఉందని దక్షిణ జిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వర్షం అంచనాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరములు, మెరుపులతో పాటు పిడుగులు పడే ఛాన్స్ ఉందని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం కురిసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లొద్దన్నారు. పొలం పనులు చేసేవారు సైతం జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని.. చిన్న పిల్లలు, వృద్ధులు, బాలింతలు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రభుత్వ వైద్యులు అవినీతికి పాల్పడితే కొరడా!

వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ విజయవాడ : ప్రభుత్వ వైద్యుల పనితీరులో మార్పురావాలని ఆరోగ్య సేవల సమన్వయాధికారులకు శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. రెండు నెలల క్రితం డిసిహెచ్ యస్లు, డిఎంహెచ్వోల సమీక్షా సమావేశంలో పలు కీలకాంశాల్ని గమనించానని, వాటిని సరిచేసేందుకు శిక్షణివ్వాలని భావించామని మంత్రి తెలిపారు. జిల్లాల్లో టీంను లీడ్ చేసే లీడర్లుగా జిల్లా అధికారులు ఎదగాలన్నారు. తాడేపల్లిలోని సెకండరీ హెల్త్ డైరెక్టర్ కార్యాలయంలో 26 జిల్లాల డిసిహెచ్యస్లకు నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ రూపొందించిన సమగ్ర యాప్ ను మంత్రి ఆవిష్కరించారు. డిసిహెచ్ ఏస్ లను నుద్దేశించి మంత్రి మాట్లాడుతూ అవినీతిని ఏమాత్రం సహించేదిలేదన్నారు. అంకిత భావంతో పనిచేయాలని మంత్రి తెలిపారు సమన్వయంతో పనిచేయడం ద్వారా వైద్యసేవల్లో ఆశించిన మార్పు తీసుకురావాలని, డిసిహెచ్ యస్ లుగా మీమీ బాధ్యతలకు పూర్తి న్యాయం చేయాలని, డిసిహెచ్ యస్ ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని మంత్రి సూచించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించడం వల్ల వాస్తవ పరిస్థితుల్ని తెలుసుకోగలుగుతారన్నారు. సమయపాలన పాటించని డాక్టర్ల విషయంలో ఉపేక్షించేదిలేదన్నారు. వ్యక్తిగత విషయాలకంటే లోగులకు సేవకు ప్రాధాన్యతనివ్వాలని, ఆర్థికాభివృద్ధికి ఆరోగ్యమే ప్రధానమనే విషయాన్ని గ్రహించాలని, వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకునే దిశగా అంకిత భావంతో పనిచేయాలని మంత్రి తెలిపారు. సెకండరీ ఆసుపత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్ల ను బాగా తగ్గించాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల్లో డిసిహెచ్ యస్ ఆధ్వర్యంలోని జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడం, హాజరు పర్యవేక్షణా యంత్రాంగం లేకపోవడం, డయాగ్నోస్టిక్ సేవల లభ్యత,



సరైన ఆడిట్ లేకపోవడం, జిల్లా స్థాయిల్లో లోపాలు, కొరతల్ని గుర్తించలేకపోవడం వల్ల వీటిని సరిచేసేందుకు శిక్షణా కార్యక్రమం అవరమని భావించామన్నారు. వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సరైన ఓరియంటేషన్ ఇవ్వగలిగితే వ్యవస్థను సరిచేయవచ్చనేది ముఖ్యోద్దేశమన్నారు. కింది స్థాయి నుండి పైస్థాయి వరకు వైద్య సేవల్ని గాడిన పెట్టాలన్నారు. సెకండరీ ఆసుపత్రుల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రిఆథరైజేషన్లు పెంచాలని మంత్రి ఆదేశించారు. గతేడాది జూన్లో 15 శాతమున్న ప్రిఆథరైజేషన్లు ఈ ఏడాది జూన్ నాటికి 24 శాతానికి పెరిగాయని, దీన్ని 80 శాతానికి పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 80 నుంచి 90 శాతం మేర ప్రిఆథరైజేషన్లు జరుగుతున్నాయని, సెకండరీ ఆసుపత్రుల్లో కూడా ఇదే స్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రిఆథరైజేషన్ల విషయంలో సెకండరీ హెల్త్ డైరెక్టర్, డిసిహెచ్ యస్ లు సీరియస్ గా వ్యవహరించాలన్నారు.

# కల్తీ కల్లు తాగి 19 మందికి అస్వస్థత.. మంత్రి పరామర్శ

హైదరాబాద్‌లో కల్తీ కల్లు తాగిన ఘటన కలకలం రేపుతోంది. ఈ ఘటనలో మొత్తం 19 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 15 మంది నిమ్స్ ఆసుపత్రిలో, 2 మంది గాంధీ ఆసుపత్రిలో, మరో ఇద్దరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు విరేచనాలు, వాంతులు, తలనొప్పులతో బాధపడుతున్నట్లు సమాచారం. కల్లు తాగిన అనంతరం ఒక్కసారిగా అస్వస్థతకు గురికావడం వల్ల కుటుంబ సభ్యులు హుటాహుటిన వారిని ఆసుపత్రికి తరలించారు. మంత్రి జూపల్లి పరామర్శ-బాధితులకు భరోసా ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని విధాల సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. కల్తీ కల్లు ఘటనను సీరియస్‌గా తీసుకున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ పర్యాటక ప్యాకేజీలు పోలీసుల దర్యాప్తు, కల్లు కాంపౌండ్ల సీజ్ ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కల్తీ కల్లు సరఫరాకు ఉపయోగిస్తున్న శంకితమైన కూకట్‌పల్లిలోని మూడు కల్లు కాంపౌండ్లను అధికారులు సీజ్ చేశారు. కల్లు నమూనాలను పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపారు. కల్తీ కల్లు కారణంగా ప్రజారోగ్యం హానికరంగా మారుతున్న నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ ముమ్మర తనిఖీలు చేపట్టింది. ప్రజలు ధారాళంగా కల్లు తాగకూడదని, అనుమానాస్పద ప్రాంతాల్లో మద్యం తాగకుండా జాగ్రత్త వహించాలని అధికారులు సూచించారు.

# బసవతారకం ఆసుపత్రికి నాట్స్ భారీ విరాళం




ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఆద్యంతం తెలుగు సామాజిక సేవకు అంకితమై ఉంటుంది. తాజాగా ఈ సంస్థ గొప్ప సేవాభావాన్ని మరోసారి చాటిచెప్పింది. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో అట్టహాసంగా నిర్వహించిన 8వ తెలుగు సంబరాల్లో నాట్స్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి భారీగా ..85 లక్షల విరాళాన్ని ప్రకటించి అందరికీ ప్రేరణగా నిలిచింది. ఈ మేరకు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, నాట్స్ సభ్యులు ఈ విరాళం చెక్కును బాలకృష్ణకు అందజేశారు. ఎన్టీఆర్ గ్లోబల్ లిటరేచర్ కమిటీ రూపొందించిన శక పురుషుడు పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సినిమా ఇండస్ట్రీ నుంచి జయసుధ, మీనా, శ్రీలీల వంటి సినీ నటులను సత్కరించారు. ముఖ్య అతిథులుగా ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, సీనియర్ హీరో వెంకటేశ్, ఏపీ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, గౌతు శిరీష, వసంత కృష్ణప్రసాద్, చదలవాడ అరవిందబాబులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఆయన సతీమణి వసుంధరా బాలకృష్ణ హాజరయ్యారు. నాట్స్ తరఫున వీరికి జీవిత సాఫల్య పురస్కారంను అందజేసారు. తెలుగువారి సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టడానికి, సేవా కార్యక్రమాల్లో తమ పాత్రను గుర్తించి ఈ పురస్కారం ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. అనేక కార్యక్రమాలు ఈ వేడుకల్లో తెలుగు కళా సాంస్కృతిక ప్రదర్శనలు, కుటుంబ సమాగమాలు, విద్యా వర్క్‌షాప్‌లు, ఆరోగ్య అవగాహన సెషన్లు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. అమెరికాలో నివసిస్తున్న తెలుగు వాసులు పెద్దఎత్తున పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు. నాట్స్ సేవా స్ఫూర్తికి ఇది గొప్ప నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ను ఎవరు స్థాపించారు? బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి 93వ జయంతి. మా హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది 93వ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని దినివీ, దీవీవీ, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీ నందమూరి తారక రామారావు శ్రీమతి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో ఎన్ని పడకలు ఉన్నాయి? బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ 2000 సంవత్సరంలో స్థాపించబడింది, దీని లక్ష్యం సరసమైన క్యాన్సర్ సంరక్షణను అందించడం. ఈ ప్రయాణం 100 పడకల సాధారణ సౌకర్యంతో ప్రారంభమైంది. అయితే, రోగుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, ఆసుపత్రి ఇప్పుడు క్రమంగా 500 పడకలకు విస్తరించింది.

# తెలంగాణ అసెంబ్లీని సందర్శించిన మేఘాలయ సభ్యుల బృందం

**హైదరాబాద్:** మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యేల బృందం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. హైదరాబాద్ లోని అసెంబ్లీ కమిటీ హాల్లో మేఘాలయ రాష్ట్ర బృందానికి పిఏసి చైర్మన్ ఆర్కేపూడి గాంధీతో కలిసి మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారితో సమావేశమై తెలంగాణ, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల గురించి సభ్యులకు వివరించారు. అసెంబ్లీ నిర్వహించే విధానంతో పాటు, అసెంబ్లీ లో ప్రజా సమస్యల్ని పరిష్కరించడానికి చేసే చట్టాలను రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి వారికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ప్రత్యేక రాష్ట్రం ఉద్దేశ్యాలను, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఔన్నత్యం గురించి మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందానికి ఆయన వివరించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో విద్యా నిధి" ఏర్పాటు, మహబూబ్ నగర్ ఫస్ట్ లక్ష్యాలను, నిరుద్యోగ యువతకు ఇచ్చే ఉచిత కోచింగ్, నైపుణ్య శిక్షణ సెంటర్ గురించి కూడా వారికి వివరించారు. ఈ సందర్భంగా మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందం అసెంబ్లీ సమావేశాల గురించి, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి గురించి, మహబూబ్ నగర్ విద్యా నిధి గురించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# జగన్ ను అడ్డుకున్న పోలీసులు



వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యానికి పర్యటనకు వచ్చిన సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రాయలసీమ ప్రాంతంలో తోతాపురి మామిడికి తక్కువ ధరల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించేందుకు జగన్ వచ్చారు. పులివెందుల నుంచి బెంగళూరు మీదుగా బంగారుపాళ్యంలోకి చేరుకున్న జగన్‌కు భారీగా జనసామూహం స్వాగతం పలికింది. అయితే పోలీస్ శాఖ ఈ పర్యటనకు ముందస్తుగా కఠిన ఆంక్షలు విధించింది. మార్కెట్ యార్డ్ వద్ద పోలీసుల బ్యారికేడ్లు - కార్యకర్తలు ఆగ్రహం బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్‌కు వెళ్లే దారులను పోలీసులు పూర్తిగా మూసివేశారు. బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, జగన్ వాహనాలు, కార్యకర్తల కదలికలపై నియంత్రణ విధించారు. కార్యకర్తలు, స్థానికులు వాహనాలను ఆపి లెక్కించడం, అనుమతులు లేకుండా వెళ్లనివ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తమైంది. జనాలు ఆంక్షలను లెక్కచేయకుండా జగన్‌ను చూడడానికి ముందుకు దూసుకెళ్లారు. ఈ క్రమంలో ఘర్షణలు చోటుచేసుకోగా, ఓ వైఎస్సార్సీపీ కార్యకర్తకు గాయాలయ్యాయి. గాయపడిన కార్యకర్తను పరామర్శించేందుకు ప్రయత్నం - ఎస్పీ అడ్డు ఈ ఘటన తెలిసిన జగన్ తన కాన్వాయ్‌ను ఆపి, గాయపడిన కార్యకర్తను స్వయంగా పరామర్శించేందుకు ప్రయత్నించారు. అయితే ఈ దశలో జిల్లా ఎస్పీ జోక్యం చేసుకుని జగన్‌ను తన వాహనం నుండి బయటకు రానివ్వలేదు. జగన్ గట్టిగా పట్టుబట్టినప్పటికీ, ఎస్పీ అనుమతించకపోవడంతో జగన్ వెనక్కి తిరిగి తన కాన్వాయ్‌లో చేరి పర్యటనను కొనసాగించాల్సి వచ్చింది. ఈ చర్యపై వైఎస్సార్సీపీ శ్రేణులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. పోలీసుల ఆంక్షలపై మండిపడుతున్న వర్గాలు, ప్రజాస్వామ్యంలో ప్రజలతో నేతల కలిసే హక్కును ఎందుకు నిరాకరిస్తున్నారని ప్రశ్నిస్తున్నాయి.

# ప్రధాని మోదీకి బ్రెజిల్ అత్యున్నత పురస్కారం

**ప్రధాని మోదీ ఐదు దేశాల** పర్యటనలో భాగంగా బ్రెజిల్‌లో పర్యటించారు. రియో డి జనీరోలో జరిగిన 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రెజిల్ అత్యున్నత పురస్కారం గ్రాండ్ కాలర్ ఆఫ్ ది నేషనల్ ఆర్డర్ ఆఫ్ సదర్న్ క్రాస్ తో ప్రధాని మోదీని సత్కరించింది. ఇరు దేశాల మధ్య సంబంధాలను పెంపొందించడానికి ప్రధాని చేసిన కృషికి గానూ దీనిని ఆయనకు ప్రదానం చేశారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా దీనిని మోదీకి ప్రదానం చేశారు. దీని తరువాత మోదీ మాట్లాడుతూ ఈ పురస్కారం తనకు మాత్రమే కాకుండా 140 కోట్లమంది భారతీయులకూ గర్వకారణమని, ఇవి ఉద్వేగపూరిత క్షణాలని అన్నారు. అన్ని వివాదాలనూ చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేది తమ ఏకాభిప్రాయమని చెప్పారు. ఇలాంటి విదేశీ పురస్కారాలను ప్రధాని అందుకోవడం ఇది 26వసారి. ప్రధానికి ఘన స్వాగతం.. బ్రిక్స్ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన ప్రధాని మోదీకి రియో డీ జనీరో నుంచి బ్రెజిల్ కు వచ్చిన మోదీకి 114 అశ్వాల కవాతుతో స్వాగతం లభించింది. అలాగే అక్కడి కళాకారులు కూడా ఆయన సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. దీని తర్వాత ఇరు ద్వైపాక్షిక సంబంధాలపై ఇరు దేశాధినేతలూ చర్చించుకున్నారు. పర్యావరణం, శుద్ధ ఇంధనం రెండు దేశాలకూ ప్రధానాంశాలని.. రాబోయే ఐదేళ్ళల్లో వాణి జ్యాన్ని 2 వేల కోట్ల డాలర్లకు చేర్చడమే లక్ష్యమని చెప్పారు. రక్షణ రంగంలో ఇండియా, బ్రెజిల్ సహకారం మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తామని ఇరు దేశాధినేతలు తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఔషధాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై నేతలు చర్చించుకున్నారు. వీటికి సంబంధించిన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ద్వైపాక్షిక చర్చలు - భారత్, బ్రెజిల్ పర్యావరణం శుద్ధ ఇంధనం, ఇరు దేశాధినేతలు పర్యావరణ పరిరక్షణ, శుద్ధ ఇంధనంపై చర్చిం చారు. వాణిజ్య లక్ష్యం: 20 బిలియన్లు రాబోయే ఐదేళ్లలో వాణి జ్యాన్ని 20 బిలియన్లకు (రూ. 1.66 లక్షల కోట్లు) పెంచే లక్ష్యాన్ని వారు ప్రకటించారు.

రక్షణ రంగ సహకారం ఇండియా/బ్రెజిల్ మధ్య రక్షణ రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఔషధ తయారీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. నరేంద్ర మోడీ ఎవరు? నరేంద్ర దామోదర్దాస్ మోడీ (జననం 17 సెప్టెంబర్ 1950) ఒక భారతీయ రాజకీయ నాయకుడు, అతను 2014 నుండి భారతదేశ ప్రధాన మంత్రిగా పనిచేస్తున్నాడు. నరేంద్ర మోడీ / భార్య (మ. 1968) మోడీకి భార్య ఉందా? జశోదాబెన్ నరేంద్రభాయ్ మోడీ (నీ చిమన్‌లాల్ మోడీ; జననం 1952) ఒక భారతీయ మాజీ పాఠశాల ఉపాధ్యాయురాలు మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విడిపోయిన భార్య. ఈ జంట 1968లో వివాహం చేసుకున్నారు, ఆమెకు దాదాపు 16 సంవత్సరాలు, మోడీకి 18 సంవత్సరాలు.



# వర్షాలతో అతలాకుతలంగా మారిన టెక్సాస్.. 200 చేరిన మృతులు

**అమెరికాలోని** టెక్సాస్ రాష్ట్రం ప్రకృతి వింతలకు తావిస్తోన్న పరిస్థితులు తీవ్ర విషాదాన్ని కలిగిస్తున్నాయి. ఇటీవల అక్కడ చోటుచేసుకున్న భారీ వర్షాలు, వరదల ఉధృతి ప్రజల జీవితాలను అతలాకుతలం చేసింది. సాధారణంగా పొడిగా ఉండే టెక్సాస్ ప్రాంతం ఈసారి భారీ వర్షాల కారణంగా జలమయమైంది. అకస్మాత్తుగా కురిసిన అతి భారీ వర్షాలతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు వరదల్లో మునిగిపోయాయి. ఈ వరదల తాకిడికి దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలే కావడం విషాదకరం. ఇంకా 160 మందికి పైగా గల్లంతైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. టెక్సాస్‌లోని కెర్ కౌంటీలోనే సుమారు 100 మంది మృతి టెక్సాస్‌లోని కెర్ కౌంటీలోనే సుమారు 100 మంది ప్రాణాలు కోల్పోయారు. గ్వాడలూప్ నది తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అత్యధికంగా ప్రభావితమయ్యారు. ఈ ప్రాంతంలో వర్షాల ఉధృతి పెరిగి నది పొంగిపొర్లడంతో పక్కనే ఉన్న కాటేజీలు, వాహనాలు పూర్తిగా వరదల్లో కొట్టుకుపోయాయి. ట్రావిస్, బర్నెట్, టామ్‌గ్రీన్, విలియమ్సన్ వంటి ఇతర కౌంటీలూ భారీ వర్షాల ధాటికి నష్టపోయాయి. మోంట్ బోనెల్, లేక్ ట్రావిస్ ప్రాంతాల్లో గాలిలో తేలుతూ ప్రయాణించే పడవలు కూడా నీటిలో మునిగిపోయాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నా.. ఆకాశం నుంచి కురుస్తున్న వాన మరో ముప్పుగా మారుతోంది. ముందస్తు హెచ్చరికల లేకపోవడం వల్లే భారీ ప్రాణ నష్టం ఈ ప్రమాదంలో ముందస్తు హెచ్చరికల లేకపోవడం వల్లే భారీ ప్రాణ నష్టం జరిగిందని స్థానికులు వాపోతున్నారు. హెచ్చరికల వ్యాప్తిలో విఫలమైన వాతావరణ శాఖపై విమర్శలు వస్తున్నాయి. వరదలు మొదలైన క్షణాల్లోనే క్షణాల్లో నీటిలో మునిగిపోయిన కార్లు, ఇండ్లు ఇప్పటికీ పూర్తిగా కనపడకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విపత్తుతో టెక్సాస్ రాష్ట్రం మానవీయ విపత్తును ఎదుర్కొంటోంది. సహాయక బృందాలు నిరంతరాయంగా రంగంలో ఉన్నాయి. జాతీయ గార్డు, రెస్క్యూ బృందాలు పని చేస్తున్నా వర్షాల తీవ్రత తగ్గకపోవడం వారి చర్యలకు అడ్డు అవుతోంది. టెక్సాస్ వాసులకు ఇది మరచిపోలేని బాధగా మిగిలిపోనుంది. తక్కువ వ్యవధిలో 511 అంగుళాలు (130280 మి.మీ) కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించాయి, దీని వలన గ్వాడాలుపే నది వెంబడి నీటి మట్టాలు వేగంగా పెరిగాయి. టెక్సాస్‌లో వరదలకు కారణమేమిటి? "మొట్టమొదట, మీరు బారీని కలిగి ఉన్నారు" మీరు బారీని కలిగి ఉన్నారు"అని చెప్ప బడింది, ఇది గత వారం ప్రారంభంలో తూర్పు మెక్సికోలో తీరాన్ని తాకిన ఉమండల వ్యవస్థ మరియు బలహీనపడుతోంది, న్యూస్ ఫిలడె ల్ఫియా వా తావరణ శాస్త్రవేత్త కేట్ బిలో సోమవారం చెప్పారు.



# అమర్నాథ్ యాత్రకు 6 రోజుల్లోనే లక్షమంది

**జమ్మూ కాశ్మీర్‌లోని పవిత్ర అమర్నాథ్ యాత్ర** ఈ నెల 3వ తేదీన ప్రారంభమై అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. కేవలం మొదటి 6 రోజుల్లోనే లక్షకు పైగా భక్తులు మంచుతో ఏర్పడే శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్వయంగా ట్విటర్ వేదికగా తెలిపారు. మంచు గుహలో శివ దర్శనం కోసం భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. 38 రోజులపాటు మాత్రమే యాత్ర గతేడాది అమర్నాథ్ యాత్ర 52 రోజులపాటు సాగింది. కానీ ఈసారి మాత్రం 38 రోజులపాటు మాత్రమే నిర్వహించనున్నారు. నిఘా, వాతావరణ పరిస్థితులు, భద్రతా ఏర్పాట్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయినా భక్తుల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. ప్రతీరోజూ వేలాదిగా భక్తులు యాత్రలో పాల్గొంటున్నారు. భద్రత, సౌకర్యాల మధ్య యాత్ర సజావుగా యాత్ర రెండు ప్రధాన మార్గాల్లో - పహల్గాం మరియు బాల్టల్ ద్వారా సజావుగా కొనసాగుతోంది. భక్తుల భద్రత కోసం భారీ భద్రతా బలగాలు, వైద్య బృందాలు, సహాయక సిబ్బందిని అధికారులు నియమించారు. ఈసారి యాత్రలో మొత్తం 5 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అమర్నాథ్ ఆలయ బోర్డు అంచనా వేస్తోంది. ఆధ్యాత్మికత, ప్రకృతి వైభవం మేళవించిన అమర్నాథ్ యాత్ర భక్తులకు జీవితానుభూతిని అందిస్తున్నదిగా వారు పేర్కొన్నారు.



# యూఏఈ గోల్డెన్ వీసాపై కీలక ప్రకటన

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) కొన్ని దేశాల వారికి జీవితకాల గోల్డెన్ వీసా మంజూరు చేస్తోందంటూ ప్రచారంలో ఉన్న వార్తలను అక్కడి ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్, కస్టమ్స్ అండ్ పోర్ట్స్ సెక్యూరిటీ స్పష్టం చేసింది. యూఏఈలో నివసించాలనే ప్రజల ఆశలను, ఆశయాలను ఆసరాగా చేసుకుని కొన్ని సంస్థలు చేస్తున్న మోసపూరిత ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. విదేశాలకు చెందిన ఓ కన్సల్టింగ్ కార్యాలయం, కొన్ని మీడియా సంస్థలు ఈ తప్పుడు వార్తలను ప్రచురించినట్లు ఐసీపీ గుర్తించింది. యూఏఈ ప్రభుత్వంతో సంబంధం లేని ఏ ప్రైవేట్ ఏజెన్సీ లేదా కన్సల్టెన్సీకి గోల్డెన్ వీసా దరఖాస్తులను స్వీకరించే అధికారం లేదని అధికారులు తేల్చిచెప్పారు. గోల్డెన్ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు కేవలం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ లేదా స్మార్ట్ అప్లికేషన్ ద్వారా మాత్రమే సంప్రదించాలని సూచించారు. యూఏఈ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే గోల్డెన్ వీసా యూఏఈ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా మాత్రమే గోల్డెన్ వీసా కేటగిరీలు, వాటికి ఉండాల్సిన అర్హతలను నిర్ణయిస్తారని ఐసీపీ వివరించింది. క్రీడలు వంటి రంగాల్లో విశేషమైన ప్రతిభ కనబరచడం వంటి అంశాల ఆధారంగా ప్రభుత్వం గోల్డెన్ వీసాలను మంజూరు చేస్తుంది.

# బ్యాడాస్ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి చిత్రబృందం

**డీజే టిల్లు,** టిల్లు స్క్వేర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు సాధించిన యువ నటుడు సిద్ధూ జొన్నలగడ్డ మరోసారి నిర్మాత నాగవంశీతో కలిసి కొత్త సినిమాకు శ్రీకారం చుట్టారు. ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రానికి 'బ్యాడాస్ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి ప్రేక్షకుల్లో అంచనాలను అమాంతం పెంచింది. బ్యాడాస్ ఫస్ట్ లుక్: రా అండ్ ఇంటెన్స్! విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సిద్ధూ జొన్నలగడ్డ గత చిత్రాలకు భిన్నంగా, పూర్తిగా రా లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. పోస్టర్‌లో ఆయన సిగరెట్ తాగుతూ చాలా ఇంటెన్స్‌గా కనిపిస్తున్నారు, సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఆయన లుక్ ఉంది. ఇక ఈ చిత్రానికి 'మధ్య వేలు పురుషుడిలా ఉంటే అనే క్యాప్షన్‌ను జోడించడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. టిల్లు సిరీస్‌లో కామెడీతో అలరించిన సిద్ధూ, ఈసారి పూర్తి భిన్నమైన పాత్రలో కనిపించనున్నారని ఈ ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది. ఈ లుక్ చూస్తుంటే, సిద్ధూ తన నటనలో కొత్త కోణాన్ని ఆవిష్కరించబోతున్నారని తెలుస్తోంది. సితార ఎంట ర్టమెంట్స్ బ్యానర్‌పై రవికాంత్ పేరేపు దర్శకత్వంలో ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ నిర్మిస్తున్నారు. క్షణం, కృష్ణ అండ్ హిస్ లీలా వంటి విభిన్న కథా చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రవికాంత్ పేరేపు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.




# నేడు స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**పసిడి ధరలు హెచ్చు తగ్గులకులో** నవుతున్నాయి. గత మూడు రోజుల నుంచి తగ్గుతూ వస్తున్న బంగారం ధర నిన్న పెరగగా ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అంతర్జాతీయం గా నెలకున్న పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకోబోయే కీలక నిర్ణయాల ప్రభావం కూడా బంగారం ధరలపై పడుతోంది. నిన్న పెరిగిన బంగారం ధరలు నేడు మళ్లీ తగ్గడంతో పసిడి ప్రియుల్లో సంతోషం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే అమెరికాలో ఆగస్ట్ 1 నుంచి డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు అమలులోకి రానున్నాయి. అమెరికా అధ్యక్షుడు ఇప్పటికే 10 ప్రాథమిక టారిఫ్‌ను అమలు చేశారు. అయితే ఎక్కువ దేశాలకు ఈ టారిఫ్ అమలు తేదీని వాయిదా వేశారు. ట్రేడింగ్ ఎకనామిక్స్ నివేదిక ప్రకారం.. అమెరికా ఇప్పటికీ అనేక బహుళ వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసే దశలో ఉంది. నేటి నుంచి కొత్త అధిక సుంకాల రేట్లను ఇతర దేశాలకు తెలియజేయనుంది. ఈ సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. అంటే, ఈ మూడు వారాలు ప్రభావిత దేశాలకు చర్చలు కొనసాగించడానికి గడువుగా ఉన్నాయి. ప్రస్తుతం గ్రాము బంగారం ధర ఈ వార్తలతో పాటు గత వారం విడుదలైన బలమైన అమెరికా ఉద్యోగాల డేటా వలన ఫెడరల్ రిజర్వ్ త్వరలో వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలను తగ్గించింది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సుంకాల ప్రభావం ఉంటుంది కాబట్టి, ఫెడ్ జూలైలో రేట్లు తగ్గించకుండా ఉండే అవకాశం ఉంది. మార్కెట్లు కూడా ఇప్పుడు సంవత్సరాంతానికి గరిష్ఠంగా రెండు తక్కువ వడ్డీ రేట్ల కోతలే ఉంటాయని భావిస్తున్నాయి. ఇక డాలర్ రేటు స్థిరంగా ఉండటంతో బంగారంపై ప్రభావం చూపింది. జూలై 9 తేదీ బుధవారం బంగారం ధరలను పరిశీలిస్తే.. భారతదేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 66 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.9,818 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.60 పెరిగి 9,000 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ. 49 పెరిగి రూ.7,364 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బంగారం ధరలు హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,180 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.90,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర క్యారెట్ల బంగారం ధర రూ. 73,640 గా నమోదైంది. విజయవాడ విష యానికి వస్తే.. విజయవాడ విష యానికి వస్తే.. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 98,180 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.73, 640 గా నమోదైంది.




# భక్తుల అభిప్రాయాలకు మరింత ప్రాధాన్యత

**తిరుమల :** ఆపదమొక్కులవాడా గోవిందా, అనాధరక్షక గోవింద నినాదాలతో తిరుమలకు చేరుకుంటున్న సామాన్యభక్తులకు సాంకేతికత సాయంతో నిర్దేశించిన సమయానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని టిటిడి, జె. శ్యామలరావు సూచించారు. తిరుమలేశుని దర్శనార్థం టిటిడి జారీచేస్తున్న పలు రకాల దర్శనాల్లో సర్వదర్శనం, సమయ నిర్దేశిత దర్శనం (ఎస్ఎస్), ప్రత్యేక ప్రవేశ దర్శన (ఎస్ఇడి) దివ్య దర్శనం మార్గాల ద్వారా తిరుమలకు భక్తులు వస్తుంటారని, ఆయా భక్తులకు సాంకేతికత (టెక్నాలజీ) సాయంతో సకాలంలో దర్శనం చేయించడంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. టిటిడిలో ఐటి విభాగం నిర్వహణలో కీలకంగా ఉన్న టిసిఎస్ ప్రతినిధులు, ఐటి అధికారులతో వర్చువల్ సమావేశమయ్యారు. తిరుమలకు వచ్చిన భక్తులు దేవదేవుని దర్శనానికి క్యూలైన్లలో చేరుకున్నప్పటి నుండి దర్శనం అయ్యేవరకు సాంకేతికత ఉపయోగించి స్వామివారి దర్శనం సులభతరం చేయించే అంశానికి పంబంధించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రణాళికా బద్ధంగా ఈ అంశంపై నిర్దిష్ట నిర్ణ యానికి వచ్చేందుకు టిసిఎస్ ప్రతినిధులు, ఐటి విభాగం ప్రతినిధులు తరచూ సమావేశాలు నిర్వహించి, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని కోరారు. టిటిడిలో ఇప్పటివరకున్న విధానంలో టిటిడి సిబ్బందితో భక్తులను ధృవీకరించడం జరుగుతోందని, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న మార్పులకు అనుగుణంగా క్యూఆర్ కోడ్, ముఖగుర్తింపు పద్ధతి ద్వారా భక్తులను నిర్ధారించే మరింత సమయాన్ని ఆదాచేసే విషయంపై పరిశీలిం చాలన్నారు. భక్తులు క్యూలైన్లో ప్రవేశించనప్పటి నుండి కంపార్టుమెంట్లలో ఎంత సయం ఉంటున్నారని, క్యూలైన్లలో భక్తులు చేరినప్పటి నుండి శ్రీవారి దర్శనానికి ఎంత సమయం అవుతోందని, ఆలయం నుండి వెలుపలకు రావ డానికి ఎంత సమయం పడుతోందన్నారు. తిరుమలలో ఏ ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి? తిరుపతి ఆలయాన్ని చుట్టుముట్టిన అత్యంత ఆశ్చర్యకరమైన రహస్యాలలో ఒకటి లోపలి గర్భగుడిలో ప్రతిధ్వనించే సముద్ర తరంగాల శబ్దం.



# నెపోటిజంపై మంచు మనోజ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**చిత్ర పరిశ్రమలో** వారసత్వం, నెపోటిజంపై ఎప్పటి నుంచో కొనసాగుతున్న చర్చపై నటుడు మంచు మనోజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినీ నేపథ్యం ఉన్నంత మాత్రాన విజయాలు వా



టంతట అవే రావని, పరిశ్రమలో నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. యంగ్ హీరో సుహాస్ నటించిన ఓ భామ అయ్యో రామ్మ చిత్ర ప్రీరిలీజ్ వేడుకకు హాజరైన మనోజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. నెపోటిజం ఒక అపవాదు మాత్రమే: మంచు మనోజ్ ఈ సందర్భంగా మంచు మనోజ్‌మాట్లాడుతూ, పరిశ్రమలో వారసత్వ నటులకే అవకాశాలు దక్కుతాయనేది ఒక అపవాదు మాత్రమే" అని అన్నారు. సినిమా నేపథ్యం అనేది కేవలం పరిశ్రమలోకి రావడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. కానీ, ఇక్కడ నిలబడాలంటే ప్రతిభను నిరూపించుకోవాలి, ప్రేక్షకుల ఆదరణ పొందాలి. అప్పుడే ఎవరైనా రాణించగలరు" అని ఆయన తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. పెద్ద బడ్జెట్ చిత్రాలు, మల్టీస్టారర్ సినిమాలు విజయాన్ని నిర్ణయించలేవని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం అవే విజయానికి కొలమానం కాదని పరోక్షంగా పేర్కొన్నారు. సుహాస్ ప్రయాణం స్ఫూర్తిదాయకం: మనోజ్ ప్రశంసలు నటుడు సుహాస్ ప్రయాణాన్ని మనోజ్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. యూట్యూబ్ నుంచి కెరీర్ మొదలుపెట్టి, కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకుని, ఇప్పుడు హీరో స్థాయికి ఎదగడం సుహాస్ కష్టానికి నిదర్శనం" అని మనోజ్ కొనియాడారు. అతని ప్రయాణం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. తమిళ నటుడు విజయ్ సేతుపతిలా ఒకవైపు హీరోగా, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణించడం అభినందనీయం" అని సుహాస్‌ను ఆకాశానికెత్తారు.

# కోహ్లీతో నాకు పరిచయం ఉంది : నోవాక్ జొకోవిచ్

**టెన్నిస్ దిగ్గజం నోవాక్ జొకోవిచ్ -** భారత క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లీ మధ్య ఉన్న బంధం తాజాగా అభిమానులను ఆకట్టుకుంది. వింబుల్డన్ టోర్నీలో జొకోవిచ్ పోరును కోహ్లీ ప్రత్యక్షంగా వీక్షించడం ఇప్పుడు వైరల్ అయింది. జొకోవిచ్ తన విజయం అనంతరం మీడియాతో మాట్లాడుతూ, విరాట్ కోహ్లీతో మా మధ్య మంచి స్నేహం ఉంది. కొన్నేళ్లుగా టెక్స్ట్ ద్వారా మాట్లా డుకుంటున్నాం. కానీ ఇప్పటివరకు వ్యక్తిగతంగా కలుసుకోలే కపోయాం" అని చెప్పారు. కోహ్లీ తనపై చూపిన అభిమానం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. గ్లాడియేటర్!" - కోహ్లీ ప్రశంస కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్‌లో జొకోవి చ్‌ను గ్లాడియేటర్‌గా అభివర్ణిస్తూ షేర్ చేసిన పోస్ట్ అభిమానుల్ని ఆకట్టు కుంది. దీనిపై స్పందించిన జొకోవిచ్, కోహ్లీలా లెజెండ్ నా గురించి అలా స్పందించడం సంతోషానిదే అన్నారు. క్రికెట్ గురించి మాట్లాడిన జొకోవిచ్ సరదాగా స్పందించారు. నేను చిన్నప్పుడు క్రికెట్ ఆడేవాడిని. కానీ దానిలో అంతగా రాణించలేదు. భారత్‌లో క్రికెట్‌కి ఉన్న మద్దతు నాకు తెలుసు. అందుకే అక్కడికి వెళ్లేలోపు నా ఆటను మెరుగుపరచాలి, లేకపోతే షర్మిండి అవు తాను" అంటూ నవ్వించారు. వింబుల్డన్‌లో అదరగొట్టిన జొకోవిచ్ ఆస్ట్రేలి యా ఆటగాడు అలెక్స్ డి మినార్‌తో జరిగిన మ్యాచ్‌లో జొకోవిచ్ అదరగొ ట్టాడు. తొలి సెట్‌ను 16తో కోల్పోయినా, ఆ తర్వాత బలంగా పుంజుకుని 64, 64, 64తో మిగతా మూడు సెట్లు గెలిచాడు. ఈ విజయం అతనికి వింబుల్డన్ క్వార్టర్ ఫైనల్‌లో 16వ సారి ప్రవేశం చేందుకు దారితీసింది. ఈసారి వింబుల్డన్ టైటిల్‌ను గెలిస్తే, జొకోవిచ్‌కి ఇది తొమ్మిదో టైటిల్ అవు తుంది. దీంతో ఫెదరర్ పేరిట ఉన్న 8 టైటిళ్ల రికార్డును సమం చేయనున్నారు.




# ఇండియా 10 టారిఫ్ కట్టాల్సిందే - ట్రంప్

**అమెరికా** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రపంచ వాణిజ్య విధానాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ సభ్య దేశాలు మరియు వాటితో వ్యాపార సంబంధాలు కలిగి ఉన్న దేశాలపై అదనంగా 10 టారిఫ్ విధించాలని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ జాబితాలో భారత్ కూడా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల భారతదేశం అమెరికాలోకి ఎగుమతించే వస్తువులపై 10 అదనపు టారిఫ్ కట్టాల్సి రావచ్చు. డాలర్ ఆధిపత్యం కాపాడాల్సిన అవసరం ట్రంప్ వ్యాఖ్యల్లో కీలక అంశం అమెరికన్ డాలర్ అంతర్జాతీయ కరెన్సీగా తన ఆధిపత్యాన్ని నిలుపుకోవాల్సిన అవసరం. బ్రిక్స్ దేశాలు తమ సొంత కరెన్సీల్లో లావాదేవీలు చేసుకునే యత్నాలు చేస్తుండటాన్ని ట్రంప్ విమర్శించారు. డాలర్‌ను కించపరచాలన్నది బ్రిక్స్ ఉద్దేశం. కానీ డాలరే అంతిమంగా కింగ్ కరెన్సీ. దానిని కాపాడటమే మా లక్ష్యం" అని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రభావం ఎలా? భారత్ బ్రిక్స్‌లో సభ్యదేశమైనందున ఈ నిర్ణయానికి తానే మొదట ప్రభావితమయ్యే దేశాల్లో ఒకటిగా మారవచ్చు. ఇప్పటికే భారత్-అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు విస్తృతంగా ఉన్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు ఆయన మళ్లీ అధ్యక్ష పదవిని గెలుచుకుంటే వచ్చే పాలనలో సాధ్యమైన విధానాలను సూచిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా విదేశీ విధానాల్లో మార్పులకు ఇది సంకేతమని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# ఫార్మాపై 200శాతం సుంకాలు.. భారత్ పై భారీ ఎఫెక్ట్

**అమెరికా** ఇప్పటికే ఉక్కు, అల్యూమినియంపై సుంకాలను అనౌన్స్ చేసింది. ఇప్పుడు వాటికి తోడు రాగిని కూడా చేర్చారు అధ్యక్షుడు ట్రంప్. రాగిపై 50 శాతం సుంకాలను ప్రకటించారు. అలాగే అమెరికా దిగుమతి చేసుకునే ఔషధాలపై సుంకాలు ఒక సంవత్సరం తర్వాత 200 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని కూడా ఆయన హెచ్చరించారు. ఇవన్నీ ఆగస్టు 1 నుంచి అమలు అవుతాయని తెలిపారు. ఇక బ్రిక్స్ దేశాలపై 10 శాతం సుంకం విధించడాన్ని ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. ఈ దేశాలు అమెరికన్ డాలర్ ను సవాల్ చేస్తున్నాయని అన్నారు. వారు అలా చేసినా పర్వాలేదు కానీ సుంకాలు చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పారు. రాగి, ఫార్మా సుంకాలతో భారత్ పై భారీ ఎఫెక్ట్.. అమెరికా రాగి, ఫార్మాలపై విధించిన సుంకాలు మిగతా దేశాలతో పాటూ భారత్ పై కూడా అత్యంత ఎక్కువగా ప్రభావం చూపించనున్నాయి. ఎందుకంటే అమెరికాకు ఎక్కువగా రాగి, మందులను ఎగుమతి చేసే దేశాల్లో భారత్ ఒకటి గా ఉంది. 202425లో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్ల విలువైన రాగి, దాని ఉత్పత్తులను ఎగుమతి చేసింది. ఇందులో గ్లోబల్ మార్కెట్లకు ఎగుమతులు 360 మిలియన్లు లేదా 17 శాతంగా ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య డేటా ప్రకారం.. సౌదీ అరేబియా (26 శాతం) మరియు చైనా (18 శాతం రాగిని ఉత్పత్తి చేస్తుండగా.. మూడో స్థానంలో భారత్ ఉంది. భారతదేశం రాగి ఎగుమతులకు అమెరికా మూడవ అతిపెద్ద మార్కెట్. సుంకాల విషయంలో భారత్, అమెరికాకు మధ్య తీవ్ర చర్చలు ఇక ఫార్మా విషయానికి వస్తే..రాగి కన్నా ఈ రంగం మరింత ఎఫెక్ట్ కానుంది. ఫార్మాపై 200 శాతం సుంకాలు విధించడం చాలా ఎక్కువ హాని కలిగిస్తుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అమెరికా భారతదేశంలో అతిపెద్ద విదేశీ ఫార్మా మార్కెట్..2025లో ఈ ఎగుమతులు 9.8 బిలియన్లకు పెరిగాయి. గత ఏడాది 8.1 బిలియన్లు ఉండగా..ఇప్పుడు అది 21 శాతం పెరిగాయి. ఇది భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే ఫార్మా మొత్తం ఎగుమతుల్లో 40 శాతంగా ఉంది.



# నేడు సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షిణ

**విశాఖపట్నంలో** ప్రసిద్ధి గాంచిన సింహాచలం ఆలయంలో నేడు, రేపు గిరి ప్రదక్షిణ మహోత్సవం జరగనుంది. ఏటా ఆషాఢ మాసంలో జరిగే ఈ పవిత్ర కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి భక్తులు హాజరవుతారు. ఈ సంవత్సరం సుమారు 5 నుంచి 6 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా వేస్తూ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. సుమారు 32 కిలోమీటర్ల పాటు సాగే ఈ ప్రదక్షిణ మార్గం భక్తులతో నిండిపోనున్నది. సురక్షితంగా ప్రదక్షిణ నిర్వహణకు ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం విశాఖ పోలీసులు, జిల్లా యంత్రాంగం సమగ్ర ఏర్పాట్లు చేశారు. దాదాపు 3 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి 6 కిలోమీటర్లకు ఒక అధికార బృందం పర్యవేక్షణ కోసం నియమించబడినట్లు ఆలయ ఈవో త్రినాథరావు తెలిపారు. భద్రతతో పాటు శాంతియుతంగా గిరి ప్రదక్షిణ పూర్తి కావాలని అధికార యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లను తీసుకుంది. వైద్య సదుపాయాలు, సేవా కార్యక్రమాలు భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూసేందుకు అధికారాలు ప్రత్యేక దృష్టి సారించారు. 32 వైద్య శిబిరాలు, 18 అంబులెన్సులు, వైద్య బృందాలు ప్రదక్షిణ మార్గం వద్ద ఏర్పాటుచేయబడ్డాయి. భక్తులకు తాగునీరు, ఆహారం, విశ్రాంతి కేంద్రాలు వంటి సేవలూ అందుబాటులో ఉండనున్నాయి.



వార్త

స్వప్నాలు చూస్తూ ఉండవద్దు, ఆ స్వప్నాలను సాధించేందుకు మేలుకోండి, మీ ప్రయత్నమే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

– డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం

# రవి శాస్త్రి లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో నేను లేను

**భారత క్రికెట్‌లో** ఒక శకం గుర్తుగా నిలిచిన స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో అభిమానుల్లో తీవ్ర భావోద్వేగాలు నెలకొన్నాయి. 2025 ఐపీఎల్ సీజన్ సీజన్ సందర్భంగా, ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న టీమిండియా ఆటగాళ్లు, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, దిగ్గజ ఆటగాళ్లు రవి శాస్త్రి, సచిన్ టెండూల్కర్, కెవిన్ పీటర్సన్, బ్రియన్ లారా, ఆశిష్ నెహ్రాలు కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా హోస్ట్ గౌరవ్



ఆయన తీసుకున్న ఈ నిర్ణయం క్రికెట్ అభిమానుల మనసులను కదిలించింది. కోహ్లీ తాజా వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి – గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్!" అని నవ్విస్తూ చెప్పిన ఈ వ్యాఖ్యలో ఆయన వయసుతో పాటు టెస్ట్ క్రికెట్‌పై తన ప్రేమను కూడా చాటారు.ఇంగ్లండ్ పర్యటకు ముందు ఆకస్మాత్తుగా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన వారం వ్యవధిలోనే కోహ్లీ తన నిర్ణయాన్ని ప్రకటించడంతో అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి.కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే శుభ్‌మన్ గిల్ సారథ్యంలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఈ కార్యక్రమానికి క్రిస్ గేల్ కోహ్లీ లేని లోటును గిల్ తన బ్యాటింగ్‌తో భర్తీ చేశాడు. దాంతో తొలి టెస్ట్‌లో ఓడిన టీమిండియా, రెండో మ్యాచ్‌లో చారిత్రాత్మక విజయాన్నందుకుంది. తాజాగా టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ ఫౌండేషన్ యూవీకెన్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి విరాట్ కోహ్లీ ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. అతనితో పాటు ఈ కార్యక్రమానికి క్రిస్ గేల్, కపూర్.. విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. మైదానంలో విరాట్ కోహ్లీని ప్రతీ ఒక్కరు మిస్స వుతున్నారని, రిటైర్మెంట్ ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించాడు. అందుకు కోహ్లీ సరదా వ్యాఖ్యలతో నవ్వులు పూయించాడు. రవి శాస్త్రి లేకుంటే టెస్ట్ క్రికెట్ రెండు రోజుల క్రితమే నా గడ్డానికి కలర్ వేసుకున్నాను. ఇంకేం ఆడమంటావ్. ప్రతీ నాలుగు రోజులకు ఒకసారి గెడ్డానికి రంగు వేసుకోవాల్సి వచ్చిందంటే.. ఆటకు వీడ్కోలు పలకాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం అని నవ్వుతూ బదులిచ్చాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ, రవి శాస్త్రి కి ధన్యావాదాలు తెలిపాడు. తన టెస్ట్ కెరీర్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని, ఆయనే లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో తాను సాధించిన ఘనతలను అందుకునేవాడిని కాదన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే, రవి శాస్త్రి లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో నేను అందుకున్న ఘనతలు ఏవి సాధ్యమయ్యేవి కావు. మా ఇద్దరి మధ్య ఉన్న క్లారిటీని కనుగోవడం చాలా కష్టం. క్రికెటర్లు తమ కెరీర్‌లో ఎదగడానికి ఇలాంటి మద్దతు చాలా ముఖ్యం. నా కోసం ప్రెస్ కాన్ఫరెన్స్‌ల్లో విమర్శలు ఎదుర్కొన్నాడు. నా క్రికెట్ ప్రయాణంలో రవి శాస్త్రి కీలకమైన వ్యక్తి.

# మోనికా కపూర్ కేసు సీబీఐ కస్టడీకి అప్పగింత



**ఎప్పుడో 1999లో** తన సోదరులతో కలిపి మనీ లాండరింగ్ నేరాలు చేసింది మోనికా కపూర్. ఓ ఆభరణాల వ్యాపారం విషయంలో తన సోదరులతో కలిసి నకిలీ పత్రాలను తయారు చేసింది. ఆ తర్వాత వ్యాపారం చేయడానికి కావల్సిన సరుకులను టాక్స్ లేకుండా దిగుమతి చేసుకోవడానికి ఆ పత్రాలను ఉపయోగించింది. దీని తర్వాత మోనికా కపూర్, పోదరులు యూఎస్ పారిపోయారు. ఈమె చేసిన మోసానికి భారత ప్రభుత్వానికి దాదాపు రూ.5కోట్ల నష్టం వచ్చింది. దీంతో మోనికా కపూర్ పై 2004లో కేసు నమోద్దైంది. సీబీఐ అధికారులకు అప్పగింత.. అప్పటి నుంచి మోనికాను దర్యాప్తు రావాలని కోర్టు నోటీసులు పంపిస్తూనే ఉంది. కానీ ఆమె మాత్రం రాలేదు. దీంతో మోనికాను అప్పగించాలని 2010లో భారత ప్రభుత్వం అమెరికాను కోరింది. ఆమెపై ఇంటర్‌పోల్ అధికారులు రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడూ ఆమెను అక్కడి నుంచి పంపడానికి ప్రయత్నిం చగా.. ఇండియా తిరిగి వెళితే తనను అధికారులు హింసలకు గురి చేస్తారని..తిరిగి పంపొద్దంటూ మోనికా న్యూ యార్క్ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఇన్నాళ్ళూ కోర్టులో ఉన్న ఆ కేసును తాజాగా కోర్టు కొట్టివేయడంతో అమెరికాలోని అధికారులు సీబీఐ కస్టడీకి అప్పగించారు. వీరు మోనికా కపూర్ ను ఎయిర్‌లైన్స్ విమానంలో బుధవారం రాత్రికి ఆమెను అమెరికా నుంచి భారత్‌కు తీసుకురానున్నారు. భారత్ అమెరికాల మధ్య ఉన్న ద్వైపాక్షిక అప్పగింత ఒప్పందం ప్రకారం న్యూయార్క్‌లోని డిస్ట్రిక్ట్ కోర్టు ఆమెను భారత్‌కు అప్పగించడానికి అనుమతి ఇచ్చింది. ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం అప్పగింత భారత్‌కు తిరిగి వస్తున్న మోనికా కపూర్, భారత్అమెరికా ద్వైపాక్షిక అప్పగింత ఒప్పందం ప్రకారం, న్యూయార్క్ డిస్ట్రిక్ట్ కోర్టు అనుమతి ఇచ్చింది. బుధవారం రాత్రి సీబీఐ అధికారులు మోనికా కపూర్‌ను విమానంలో భారత్‌కు తరలించనున్నారు.

# ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య మళ్లీ భగ్గుమన్న విభేదాలు

**అమెరికా** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు మళ్లీ భగ్గుమన్నాయి. లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్స్టీన్‌కు సంబంధించిన కీలక దస్త్రాలను (ఎప్స్టీన్ ఫైల్స్) ప్రభుత్వం ఎందుకు తొక్కిపెడుతోందంటూ మస్క్ నేరుగా ట్రంప్‌ను నిలదీయడంతో ఈ వివాదం కొత్త మలుపు తీసు కుంది. ఈ వ్యవహారం ఇప్పుడు అమెరికా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎప్స్టీన్ ఫైల్స్‌ను ట్రం ప్ విడుదల చేయకపోతే ప్రజలు ఆయన్ను ఎలా నమ్ము తారు?" అంటూ మస్క్ మంగళవారంఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా నేరుగా ప్రశ్నించారు. అంతేకాకుండా తాను కొత్తగా స్థాపించిన "అమెరికా పార్టీ అధికారంలోకి వ స్తే ఈ కుంభకోణాన్ని బయటపెట్టడమే తమ తొలి ప్రాధా న్యత అని ఆయన స్పష్టం చేశారు. వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో.. ఇటీవల అమెరికా న్యాయశాఖ ఈ కేసుపై కీలక ప్రకటన చేసింది. ఎప్స్టీన్ నివాసాలు, ప్రైవేట్ ద్వీపంలో సోదాలు చేసినా ఎలాంటి క్ల యింట్ లిస్ట్ దొరకలేదని, ఈ కేసుకు సంబంధించి ఇకపై ఎలాంటి సమాచారం వెల్లడించబోమని స్పష్టం చేసింది. ఈ ప్రకటన "పైనే మస్క్ తీవ్రంగా స్పందించారు. వైట్‌హౌస్‌లో జరిగిన మీడి యా సమావేశంలో ఇదే అంశంపై ట్రంప్‌ను ప్రశ్నించగా, ఆయన ఆ విషయాన్ని దాటవేశారు. మీరు ఇంకా ఎప్స్టీన్ గురించే మాట్లాడుతున్నారా?" అని విలేకరిని ఎదురు ప్రశ్నించారు. అయితే, గతంలో ట్రంప్, అటార్నీ జనరల్ పామ్ బోండీ ఇద్దరూ ఎప్స్టీన్ నెట్‌వర్క్‌ను బయటపెడతామని హామీ ఇచ్చారు. ఆ జాబితా తన డెస్క్‌పై ఉందని బోండీ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పడం గమనార్హం. ట్రంప్ స్పందన – ప్రశ్నలకు దాటవేత వైట్‌హౌస్ మీడియా సమావేశంలో ఈ అంశంపై విలేకరులు ట్రంప్‌ను



ప్రశ్నించగా, మీరు ఇంకా ఎప్స్టీన్ గురించే మాట్లాడుతున్నారా?" అంటూ ప్రత్యుత్తరమిచ్చారు. అయితే ఇది ప్రశ్నను తప్పించుకునే ప్రయత్నంగా విమర్శలు ఎదుర్కొంది. ఎలోన్ మస్క్ కు 14 మంది పిల్లలు ఉన్నారా? 2002 నుండి ఎలోన్ మస్క్ నలుగురు వేర్వేరు మహిళలతో 14 మంది పిల్లలను కన్నారు. అతని మొదటి కుమారుడు 2002లో కేవలం 10 వారాల వయసులో విషాదకరంగా మరణించాడు. అప్పటి నుండి మస్క్ జస్టిన్ విల్సన్, గ్రిమ్స్, షివోన్ జిలిస్ మరియు ఆష్లే సెయింట్ క్లెయిర్‌లతో పిల్లలకు తండ్రి అయ్యాడు.

# హాట్ స్టార్ లోకి వస్తున్న దేశభక్తి థీమ్ ఉన్న సినిమా



**జియో హాట్‌స్టార్** వేదికగా నేరుగా ఒక భారీ యాక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఆ సినిమా పేరు సర్జమీన్. ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించిన ఈ చిత్రానికి కాయోజ్ ఇరానీ దర్శకత్వం వహించారు. పృథ్వీరాజ్ సుకుమారన్, కాజోల్, ఇబ్రహీం అలీఖాన్ వంటి భారీ తారాగణం ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా కశ్మీర్‌లోని ఉగ్రవాదంపై భారతీయ సైన్యం చేసే పోరాటం నేపథ్యంలో తెరకెక్కింది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ నిర్మాణానికి భారీగానే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. కథాంశం కీలక పాత్రలు సర్జమీన్ సినిమా కథాంశం కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలను, వాటిని ఎదుర్కోవడంలో భారత సైన్యం పడే శ్రమను కళ్ళకు కట్టినట్లు చూపించనుంది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ ఆర్మీ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన భార్య పాత్రలో అలనాటి స్టార్ హీరోయిన్ కాజోల్ నటించారు. ఇక, ఉగ్రవాది పాత్రలో ఇబ్రహీం అలీఖాన్ కనిపించనున్నారు. ఈ సినిమా కేవలం యాక్షన్ సన్నివేశాలకే పరిమితం కాకుండా, బలమైన ఎమోషన్స్‌తో కూడిన కథనంతో సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. ఓటీటీ విడుదల వివరాలు చిత్ర బృందం నమ్మకం సర్జమీన్ సినిమాను నేరుగా జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. కశ్మీర్ నేపథ్యంలో, దేశభక్తి నేపథ్యంలో, ఆర్మీకి, ఉగ్రవాదులకు మధ్య జరిగే పోరాటానికి సంబంధించిన సినిమాలు గతంలో చాలానే వచ్చాయి. కొన్ని భారీ తారాగణంతోనూ, భారీ నిర్మాణ విలువలతోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే, సర్జమీన్ మేకర్స్ మాత్రం ఈసారి సున్నితమైన అంశాలను మరింత లోతుగా, గాఢంగా చెప్పడానికి ప్రయత్నించామని, ఇది ప్రేక్షకులను కట్టిపడేస్తుందని నమ్మకంతో ఉన్నారు. మరి ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ ఓటీటీ ప్రేక్షకులకు ఏ స్థాయిలో కనెక్ట్ అవుతుందో చూడాలి.

# యష్ దయాల్‌పై కేసు నమోదు..10 ఏళ్ల జైలు శిక్ష?

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)** జట్టుకు చెందిన స్టార్ పేసర్ యష్ దయాల్ ప్రస్తుతం తీవ్రమైన ఆరోపణలతో వార్తల్లో నిలిచాడు. ఓ మహిళను లైంగికంగా వేధించాడన్న ఆరోపణల నేపథ్యంలో యష్ దయాళ్‌పై ఉత్తరప్రదేశ్, ఘజియాబాద్‌లోని ఇందిరాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పెళ్లి పేరుతో తనను మోసం చేశాడని, లైంగిక సంబంధం పెట్టుకున్నాడని ఉజ్వల సింగ్ అనే యువతి ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఫిర్యాదు చేసింది. శారీరకంగా, మానసికంగా తనను వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. గత ఐదేళ్లుగా తనను అన్ని రకాలుగా వాడుకున్నాడని, పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చే సరికి ముఖం చాటేసాడని తెలిపింది. ఇతర అమ్మాయిలతో కూడా యష్ దయాళ్ సంబంధాలు పెట్టుకున్నాడని ఆరోపించింది. యష్ దయాళ్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్స్, ఫోటోలు, వీడియో కాల్ రికార్డ్స్ వంటి పక్కా ఆధారాలు ఉన్నాయని కూడా వెల్లడించింది. రిలేషన్‌లో ఉన్న సమయంలో డబ్బులు తీసుకున్నట్లు కూడా పేర్కొంది. ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని, దాంతోనే ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. సదరు యువతి ఫిర్యాదుపై స్పందించిన సీఎంవో, పూర్తి విచారణ జరిపి జూలై 21లోపు నివేదికను సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. సీఎంఓ ఆదేశాలతో ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69 కింద యష్ దయాళ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పెళ్లి, ఉద్యోగం లాంటి తప్పుడు వాగ్దానాలతో మోసం చేసిన ఘటనల్లో ఈ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు. ఈ సెక్షన్ ప్రకారం నేరం రుజువైతే పదేళ్ల వరకు జైలు శిక్ష తోపాటు జరిమానా విధించే అవకాశం ఉంది. యష్ దయాళ్ తండ్రి ఈ ఆరోపణలను కొట్టిపారేసాడు. ఆ యువతి ఎవరో తమకు తెలియదని చెప్పాడు. యశ్ దయాళ్ మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు.ఐపీఎల్ 2025 సీజన్‌లో యష్ దయాళ్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాడు. అవకాశం 15 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసాడు. ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో అతని ప్రదర్శన కీలకంగా మారింది. పంజాబ్‌తో జరిగిన ఫైనల్లోనూ యష్ దయాళ్ ఒక వికెట్ తీసాడు. తాజా ఆరోపణలు, కేసు యష్ దయాళ్ కెరీర్‌పై ప్రభావం చూపనుంది.ఈ కేసు ఆధారంగా, క్రికెట్ బోర్డు కూడా స్పందించే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు క్రికెటర్లపై ఇటువంటి ఆరోపణల నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకున్న బోర్డు, ఈ వ్యవహారంలో కూడా విచారణ చేపట్టవచ్చని భావిస్తున్నారు.ఈ ఘటనపై ఐపీఎల్,బీసీసీఐ ఎలా స్పందిస్తాయో, కేసు పరిణామాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది. యష్ దయాల్ ఎవరు? యాష్ దయాల్ ఒక భారతీయ క్రికెటర్, వుడ్లాక్స్ బౌలర్, లో జన్మించారు. యష్ దయాల్ లో ఎప్పుడు ప్రవేశించారు? డెబ్యూట్: 2022లో గుజరాత్ టైటాన్స్ ద్వారా ..3.2 కోట్లలో





కొనుగోలు, ఏప్రిల్ 13, 2022–టీముగా గుజరాత్ టైటాన్స్‌అలో ప్రత్యక్ష మ్యాచ్.2024 వేలంలో శిదితీ ఎంపిక చేసుకుంది ..5 కోట్లలో.

# ఆ మూడు దేశాల కలయిక భారత్ భద్రతకు ముప్పు : అనిల్ చౌహాన్

**చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్,ల** కలయిక భారత్ సుస్థిరత, భద్రతకు తీవ్ర సవాళ్లను సృష్టించగలదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్‌వ్యాఖ్యానించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని పలు దేశాల్లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అదునుగా చేసుకొని, వాటిపై విదేశీ శక్తులు పట్టును పెంచుకునే ముప్పు ఉందన్నారు. దీనివల్ల కూడా భారత్‌కు సవాళ్ల ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ సీడీఎస్ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో పాక్ కొనుగోలు చేసిన ఆయుధాల్లో దాదాపు 70 నుంచి 80 శాతం చైనావేనని ఆయన గుర్తు చేశారు. చైనా ఆయుధ తయారీ కంపెనీలతో పాకిస్థాన్ పెద్దఎత్తున ఒప్పందాలను కుదుర్చుకుందని అనిల్ చౌహాన్ తెలిపారు. ఆయా కంపెనీల ఆయుధ తయారీ యూనిట్లు, నిపుణులు పాక్ గడ్డపై కూడా కార్యకలాపాలు సాగిస్తుండొచ్చని అంచనా వేశారు. ఆపరేషన్ సిందూర్ వేళ .. అణ్వస్త్ర దేశాలైన భారత్ పాక్‌లు మే 7 – 10 మధ్య తొలిసారిగా నేరుగా సైనిక శక్తులతో తలపడ్డాయన్నారు. నాలుగు రోజుల ఆపరేషన్ సిందూర్ వేళ చైనా సరిహద్దుల్లో ఎలాంటి అసాధారణ సైనిక చర్యలూ చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. చైనా పాక్ మధ్య వ్యూహాత్మక స్నేహం ఉందన్న,ఆపరేషన్ సిందూర్ చాలా తక్కువ రోజులే కొనసాగడంతో చైనా వైపు నుంచి స్పందన రాలేదని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. అయినప్పటికీ ఆ రెండు దేశాల స్నేహాన్ని తప్పకుండా భారత్ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్ మెయిలింగ్‌కు భయపడకుండా "ఆపరేషన్ సిందూర్‌ను భారత్ నిర్వహించిందన్నారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య సైనిక ఘర్షణకు ఆపరేషన్ సిందూరే ఏకైక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత్ చేపట్టిన ఈ సైనిక చర్య చాలా ప్రత్యేకమైందని, దాని నుంచి ఆసియా దేశాలతో పాటు యావత్ ప్రపంచం పాఠాలను నేర్చుకోవచ్చన్నారు. పాక్ ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన భారత్ రాబోయే కాలంలోనూ సంప్రదాయక సైనిక ఘర్షణలే జరిగే అవకాశం ఉంది. అణ్వాయుధాల వినియోగం దాకా పరిస్థితులు తీవ్రతరం కావు. ఇందుకు మూడు ప్రాథమిక కారణాలు ఉన్నాయి. అందుకే ఏ పరిస్థితుల్లోనైనా పాక్ కూడా భారత్‌తో సాధారణ తరహా సైనిక ఘర్షణకే దిగుతుంది. ఈవిషయం పాక్‌కు బాగా తెలుసు. అందుకే అది సంప్రదాయక ఘర్షణకే పరిమితం అవుతుంది అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. సవాళ్లను ఎదుర్కొనేలా భారత్ సమాయత్తం కావాలి సంప్రదాయక సైనిక ఘర్షణను పతాక స్థాయికి తీసుకెళ్లే సత్తా భారత్‌కు ఉందని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. సైబర్, ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ మార్గాల్లోనూ దాడులు జరిపే సత్తా మన దేశానికి ఉందన్నారు.



# తహావూర్ రాణా మరోసారి కస్టడీ పొడిగింపు


**26/11 ముంబై** ఉగ్రదాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తహావూర్ రాణా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. బుధవారం ముగిసిన కస్టడీ గడువు నేపథ్యంలో, రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తు కీలక దశలో ఉండగా, రాణా కస్టడీ పొడిగింపు ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్ఐఏ ఛార్జిషీట్, దర్యాప్తు వివరాలు ఈ కేసుకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇటీవల రాణాపై అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. దర్యాప్తులో భాగంగా, అధికారులు ఇప్పటికే రాణా గొంతు, చేతిరాత నమూనాలను సేకరించారు. సహ నిందితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో రాణా జరిపిన టెలిఫోన్ సంభాషణల రికార్డింగ్‌లతో ఈ నమూనాలను సరిపోల్చనున్నారు. ముంబై దాడుల కోసం లక్ష్యాలను ఎంపిక చేసేందుకు హెడ్లీకి అవసరమైన మ్యాప్‌లు, సూచనలతో కూడిన చేతిరాత నోట్లను రాణానే అందించాడని ఎన్ఐఏ అనుమానిస్తోంది. ఇది కేసులో రాణా పాత్రను మరింత స్పష్టం చేస్తుందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. రాణా వాదనలు, విచారణ వివరాలు ఎన్ఐఏ విచారణలో తహవూర్ రాణా తనపై ఉ న్న ఆరోపణలను పూర్తిగా ఖండించాడు. ముంబై దాడుల ప్రణాళికతో గానీ, వాటిని అమలు చేయ డంతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు. తన చిన్ననాటి స్నేహితుడైన హె డ్లీనే రెక్కీ, ప్రణాళిక మొత్తం చూసుకున్నాడని, ఈ దాడికి పూర్తి బాధ్యత అతడిదేనని రాణా పే ర్కొన్నాడు. విచారణ సమయంలో తాను ముం బై, ఢిల్లీతో పాటు కేరళకు కూడా వెళ్లినట్లు అంగీక రించిన రాణా, ఒక పరిచయస్తుడిని కలిసేందుకే కేరళ వెళ్ళానని చెప్పి, ఆ వ్యక్తి వివరాలను అధికారులకు అందించాడు. రాణా వాదనలు ఎంత వరకు వాస్తవమో దర్యాప్తు ద్వారానే తేలాల్సి ఉంది. పాకిస్థాన్ సైన్యంలో వైద్యుడిగా పనిచేసిన రాణాను, ఈ కేసులో విచారణ నిమిత్తం



అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# మరో ముష్రాఫ్ కాబోతున్న మునీర్?


**పాకిస్థాన్** మళ్లీ సైనిక పాలనలోకి వెళ్లనుందా? అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ మధ్య విబేధాలు తారాస్థాయికి చేరాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది. పాక్ సంక్షోభంలోకి వెళ్తుందనే ఊహాగానాలు మళ్లీ తెరపైకి వచ్చాయి. గతేడాది మార్చిలో రెండోసారి అధ్యక్ష పదవిని చేపట్టిన జర్దారీ, రాజ్యాంగ అధికారాలను చురుకుగా వినియోగించడాన్ని సైనిక వర్గాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ఆంగ్లపత్రిక ఒకటి తెలిపింది. ముఖ్యంగా సీనియర్ నియామకాలు, విదేశాంగ విధానం, కీలక పోస్టింగుల విషయంలో జర్దారీ సైనిక సూచనలను పట్టించుకోకుండా ముందుకెళ్తుండటం మునీర్‌తో విభేదాలు మరింత బలపడ్డాయి. సైనిక వర్గాల్లో అసంతృప్తిని పెంచినట్లు సమాచారం పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ కుమారుడు బిలావల్ భుట్టో ఇటీవల భారత్‌కు హాఫీజ్ సయీద్, మసూద్ అజర్ వంటి ఉగ్రవాదులను అప్పగించాలనే వ్యాఖ్యలు పాక్ జిహాదీ వర్గాలను ఆగ్రహానికి గురిచేశాయి. ఇది కూడా సైనిక వర్గాల్లో అసంతృప్తిని పెంచినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సైనిక తిరుగుబాటుకు మునీర్ సిద్ధమయ్యారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. గతంలోనూ పాక్‌లో సైన్యం అధికారాన్ని హస్తగతాన్ని చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ మూడుసార్లు 1958, 1977, 1999 సంవత్సరాల్లో ప్రజా ప్రభుత్వాలపై సైన్యం తిరుగుబాటు చేసింది. 1999లో జనరల్ పర్వేజ్ ముషరఫ్ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్‌ను తొలగించారు. అంతకు ముందు 1977లో జనరల్ జియా ఉల్ హక్ ప్రధాన



మంత్రి జుల్ఫికర్ భుట్టో (జర్దారీ మామ) ప్రభుత్వాన్ని కూల్చారు. ఇక, 2022లో సైన్యాధిపతిగా నియమితుడైన మునీర్‌కు గూఢచారి సంస్థ, సైన్యం ఇంటెలిజెన్స్‌లో అనుభవం ఉంది. ఆయనను అత్యంత కర్కోటకుడిగా పరిగణిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ భేటీ అయ్యినప్పటికీ, ఆయన విదేశీ సంబంధాలను ప్రధానంగా ఆర్మీ ఆధిపత్యానికి అనుగుణంగా మలుచుకుంటున్నారని విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. జజర్దరీతో బలవంతంగా రాజీనామా ఆలోచనలో సైన్యం పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ సహ అధ్యక్షుడైన అసిఫ్ జర్దారీ సంకీర్ణ ప్రభుత్వం ఒప్పందంలో భాగంగా రెండోసారి అధ్యక్షుడయ్యారు. తాను చట్టబద్ధంగా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నానని స్పష్టం చేస్తూ.. సైనిక ఒత్తిళ్లకు తలొగ్గకుండా కొన్ని ఆదేశాలను అడ్డుకుంటున్నారు.

## భారమైన జ్ఞాపకాలు

### కల్ప తరువు



దివి నుంచి భువికి వర్షాన్ని రప్పించెదను
జీవకోటికి దాహార్తి తీర్చెదను
సమస్త జీవరాసులకి
ప్రాణ వాయువును అందించి
వాటి మనుగడకి దోహదపడెదను
మీకు మంచి ఫలాలును అందించి
మీ ఆకలిని తీర్చెదను
మీ ఇంట్లో వంట కొరకు
వంట చెరకునై మండెదను
నా కర్రలతో మీకు నివాసాన్ని ఏర్పరచి
మీకు ఒక గూడునిచ్చెదను
దారిలో వెళ్లే బాటసారులకి నీడనిచ్చి
నా ఒడిలో హాయిగా సేద తీర్చెదను
నా పువ్వుల్లోకి మకరందం స్వీకరించి
తేనెటీగలు మీకు తేనెనిచ్చును
ఎన్నో రకాల పక్షులకి నా గుటిలో
ఆవాసాన్నిచ్చెదను. వృద్ధాప్యంలో మీ చేతిలో
ఊతకర్రనై
మిమ్మల్ని ముందుకు నడిపించేది నేనే
మీరు కాలం చేశాక మిమ్మల్ని
పాడెనై కాటికి మోసేది నేనే
మీ చేతిలో కాలే ఆఖరి కట్టెను నేనే
మీరు నన్ను రక్షిస్తే
జననం నుంచి మరణం వరకు
సదా మీ వెన్నంటే ఉంటా.

### ప్రకృతి ఒడిలో

ఒకింత ఉల్లాసం తూనీగలు
తిరుగాడుతుంటే ఒకింత సంతోషం
సీతాకోకచిలుకలు ఎగురుతుంటే
ఒకింత ఆనందం కోయిలలు గానం
వింటుంటే ఒకింత ఆహ్లాదం
పచ్చిక బయళ్లు తలూపుతుంటే
ఒకింత మనోహరం
పూలు పరిమళం వెదజల్లుతుంటే
ఒకింత పులకింత నెమళ్లు
పురివిప్పుతుంటే ఒకింత గిలిగింత
చిలుకలు పలుకుతూ ఉంటే
ఒకింత ఆశ్చర్యం సాలీళ్లు గూళ్లు
అల్లుతూ ఉంటే ఒకింత ఉత్సాహం
సమీరం చల్లగా మీటుతూ ఉంటే ఒకింత
పరవశం
వాన తుంపరలు తాకుతూ ఉంటే
ఒకింత సంబరం అంబరాన విహంగాలను
వీక్షిస్తుంటే
ఒకింత తన్మయత్వం స్తుంటే సేద
తీరుతుంటే.

